PEOPLES DAIRY

# పీపుల్స్ డైరీ

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

RNI NO: TEL/TEL/2009/28544



WANTED

రిపోర్టర్స్ కావలెను

తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్‌డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.

తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.

Cell : 9493019044, 9618509859



సంపుటి : 15 సంచిక : 209 | Vol : 15 Issue : 209 | Editor : KONDAPARTHI KIRAN CELL : 9493019044 | కరీంనగర్, శనివారం 27 డిసెంబర్ 2025 Karimnagar, Saturday 27 December 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 వెల రూ : 4-00 | Pages : 08 Price : 4-00





# 2025 చావు కేకలు...!

2వ పేజీలో..

## జనం మరిచిపోలేని సంవత్సరం

- 2025లో ఇన్ని ప్రమాదాలా...?
- అత్యంత విషాదకరమైన సంవత్సరం ఇదే...
- రోడ్లపై నెత్తుటి దారలు...
- అగ్ని ప్రమాదాల్లో 160కి పైగా మరణాలు
- రోడ్డు ప్రమాదాల్లో సుమారు 2700పైగా బలి
- సుమారు 8వేల మందికి పైగా గాయాల పాలు

## రెడీ అవుతున్న కొత్త ఆర్థిక కారిడార్

- 2026 ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వచ్చేఛాన్స్
- ఇండోర్ టు హైదరాబాద్ ఇక రయ్.. రయ్
- 7 గంటలతు తగ్గనున్న ప్రయాణ సమయం



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంలోని పారిశ్రామిక కేంద్రమైన ఇండోర్‌తో అనుసంధానించే హైదరాబాద్-ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది మొదటి భాగంలో.. అంటే ఏప్రిల్ నాటికి ఈ రహదారి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి ఇండోర్ వెళ్లడానికి పట్టే సమయం 18 గంటల నుంచి కేవలం 11 గంటలకు తగ్గుతుంది. అంటే దాదాపు 7 గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ 695 కిలోమీటర్ల పొడవైన రహదారి మహారాష్ట్రలోని నాందేడ్, అకోలా వంటి నగరాల మీదుగా సాగుతుంది. తెలంగాణలో ఈ రహదారి సుమారు 100 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మన రాష్ట్రంలో బోధన్, ఎల్లారెడ్డి మీదుగా సంగారెడ్డికి చేరుకుని.. అక్కడి నుంచి జాతీయ రహదారి 65 ద్వారా హైదరాబాద్‌కు అనుసంధానమవుతుంది.

హైదరాబాద్ నగరం ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. ఈ కొత్త ఆర్థిక కారిడార్ రాకతో నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం (మిగతా 2లో...)

## అనుమానంతో ఉన్మాదిలా...

- పిల్లల ముందే భార్యను పెట్రోల్ పోసి తగులబెట్టిన భర్త!
- కన్నకూతురిని సైతం మంటల్లో నెట్టిన వైనం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- గాయాలతో బయటపడిన కుమార్తె, మృతిచెందిన భార్య

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో దారుణం చోటుచేసుకుంది. అనుమానంతో ఉన్మాదిగా మారిన భర్త భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం(డిసెంబర్ 24) జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. అనుమానంతో భర్త వెంకటేష్, కేవలం తన భార్యనే కాకుండా, కన్నకూతురిని కూడా చంపేందుకు ప్రయత్నించిన ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

డిసెంబర్ 24వ తేదీన జరిగిన ఈ దారుణంలో వెంకటేష్ మృగంలా ప్రవర్తించాడు. తన ఇద్దరు పిల్లలు (కుమార్తె సాత్విక, కుమారుడు నరేందర్) చూస్తుండగానే భార్య త్రివేణిపై దాడి చేశాడు. ఆపై తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఆమెపై పోసి నిప్పంటించాడు. మంటల్లో చిక్కుకున్న తల్లి ఆక్రందనలు చూసి తట్టుకోలేక, ఆమెను కాపాడేందుకు కుమార్తె సాత్విక పరుగున వచ్చింది. (మిగతా 2లో...)

- కొత్త ఏడాది నుంచి 'ఉపాధి హామీ'లో కీలక మార్పులు..?
- తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

## అక్రమాలకు చెక్

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ఉపాధి హామీ పనులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలులో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు కీలక మార్పులు చేయడానికి సిద్ధం అయ్యింది. ఉపాధి పనులు చేయకుండానే బిల్లులు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఇకపై ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టి.. పారదర్శకతకు పెద్దపీట వేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉపాధి బిల్లులను ఖజానా (ట్రెజరీ) శాఖకు పంపిన తర్వాతే నిధులు విడుదల చేసేలా.. తెలంగాణ ప్రభుత్వం నూతన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పులు వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి రానున్నాయి.

ఈ కొత్త విధానం ప్రకారం.. ఉపాధి హామీలో భాగంగా, సెంట్రల్, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టే పలు రకాల పనుల వివరాలను 'ఎస్‌ఎన్‌ఏ స్పార్ష్' మాడ్యూల్‌లో ఎంటర్ చేయాలి. గ్రామస్థాయిలో జరిగిన పనులకు సంబంధించి.. ఉపయోగించిన సామగ్రి, కూలీలు చేసిన పనుల రికార్డులను ట్రెజరీకి సమర్పించాల్సి ఉంటుంది. అటవీశాఖ, ఐటీడీఏ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరిగే.. ఉపాధి పనులన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఈ పనులు ముందు ట్రెజరీ (మిగతా 2లో...)

## ఎమ్మెల్యే అత్యుత్సాహం



### విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

- సీఎం అనుచరుడి పుట్టినరోజున ఎమ్మెల్యే అతి...
- వ్యవసాయ మార్కెట్ యార్డులో బాణసంచా..
- విద్యార్థుల పైకి దూసుకెళ్లిన నిప్పు రవ్వలు
- తృటిలో తప్పించుకున్న విద్యార్థులు
- విద్యార్థుల మీద నిప్పు రవ్వలు ఎగసిపడుతున్నా వెకిలి నవ్వులు

2లో



## మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డు బంద్!

- పెరిగిన ధరల ఎఫెక్ట్
- భోజన కార్మికులకు అదనపు భారంతో ఈ నిర్ణయం
- ప్రభుత్వం గుడ్డుకు రూ.6 మాత్రమే చెల్లిస్తోంది
- మార్కెట్‌లో రూ.8 పలుకుతోన్న ఎగ్
- ధరలు దిగాక మళ్లీ అందించే ఛాన్స్

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలో కోడి గుడ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్లు కష్టమైంది. వారానికి మూడుసార్లు ఇవ్వాల్సిన గుడ్లను రెండుసార్లు మాత్రమే పెడుతున్నారు. గుడ్ల ధర పెరగడంతో.. కొనుగోలు చేయాలంటే వంట కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తే బాగుంటుందని సూచనలు వస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం అమలుతో పాటు, మధ్యాహ్న భోజనంలో మార్పులు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. గత కొన్ని రోజులుగా తెలంగాణలో (మిగతా 2లో...)

## దేశంలోనే పెద్ద నగరం హైదరాబాద్?

2వ పేజీలో..

- ప్రభుత్వ నిర్ణయంతో వైశాల్యపరంగా టాప్ కానుందా..?
- 27 మునిసిపాలిటీల విలీనం... వార్డుల పెంపు
- 150 నుంచి 300 వార్డులకు పెరుగుదల
- 2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో దేశంలోనే అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్



# చావు కేకలు....!

- జనం మరిచిపోలేని సంవత్సరం
- 2025లో ఇన్ని ప్రమాదాలా...?
- అత్యంత విషాకరమైన సంవత్సరం ఇదే...
- రోడ్లపై నెత్తుటి దారలు...
- అగ్ని ప్రమాదాల్లో 160కి పైగా మరణాలు
- రోడ్డు ప్రమాదాల్లో సుమారు 2700పైగా బలి
- సుమారు 8వేల మందికి పైగా గాయాల పాలు


పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : 2025 ఏడాదిలో తెలంగాణనే కాదు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన మొదటి ప్రమాదం సంగారెడ్డి జిల్లాలోని సిగాచి ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు, పాశమైలారంలోని సిగాచి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా యూనిట్‌లో రియాక్టర్ పేలుడం కారణంగా సుమారు 40 మందికిపై కార్మికులు మరణించారు. ఇందులో కొందరు కార్మికలు అక్కడికక్కడే మంటల్లో సజీవదహనం అయ్యారు. కొంతమంది కనీసం మృతదేహాలు కూడా లభించలేదు. వీరిలో చాలా వరకు వలస కూలీలే ఉన్నారు. అలాగే ఈప్రమాదంలో మరో 33 మంది వరకు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికి ప్రభుత్వ పరిహారం కూడా ప్రకటించింది. ఇది 2025లో తెలంగాణలో జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదాల్లో ఒకటిగా నమోదైంది.

ఇక ఈ ఏడాదిలో జరిగిన మరో ఘోర ప్రమాదం. హైదరాబాద్‌లోని పాతబస్తీలో ఉన్న గుల్జార్ హౌజ్‌లో జరిగిన అగ్నిప్రమాదం. ఇది కూడా యావత్తు తెలంగాణను దిగ్భ్రాంతి గురిచేసిన గటన. ఈ ప్రమాదం మే 18వ తేదీని తెల్లవారుజామున జరిగింది. హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని చార్మినార్ సమీపంలో గుల్జార్ హౌజ్‌లో తెల్లవారు జామున మంటలు చెలరేగి సుమారు 17 మంది సజీవ దహనం అయ్యారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికిలో చిన్నారు, మహిళలే ఎక్కువగా ఉన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

ఇక తెలంగాణను తీవ్ర విషాదంలోకి నెట్టిన మరో ఘోర ప్రమాదం. నవంబర్ 3వ తేదీన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం. హైదరాబాద్ నుంచి తాండూరు వెళ్తున్న ఒక ఆర్టీసీ బస్సును హైదరాబాద్-బీజాపూర్ హైవేపై గ్రావెల్ లోడెడ్ టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో 19-20 మంది అక్కడికక్కడే మరణించారు. మరెందరో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వారు కూడా మరణించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో చిన్న పిల్లలు, మహిళలు కూడా ఉన్నారు.

తెలంగాణలో జరిగిన మరో ప్రమాదం అదిలాబాద్ ప్రైవేట్ బస్సు ప్రమాదం, అడిలాబాద్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు గాయపడ్డారు. ఇది కూడా రాష్ట్రంలో బస్సు ప్రమాదాల శ్రేణిలో భాగమైంది. అలాగే భద్రాచలంలో నిర్మాణంలోని భవనం కూలిన ఘటనలో ఇద్దరు మరణించారు. మరి కొందరు గాయపడ్డారు. ఇక మొత్తానికి ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ఘటనలు ఎక్కువగా నమోదయ్యాయి, మొత్తం అగ్నిప్రమాదాల్లో 160పై మరణాలు సంభవించగా.. రాష్ట్ర వ్యాప్తంగా 7,333 రోడ్డు ప్రమాదాల్లో 2,702 మంది మరణించగా, 8,118 మంది గాయపడినట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ ఘటనలు రోడ్డు భద్రత, పారిశ్రామిక భద్రతపై మరింత శ్రద్ధ అవసరమని తెలియజేస్తున్నాయి.





# ఎమ్మెల్యే అత్యుత్సాహం...

- విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం
- సీఎం అనుచరుడి పుట్టినరోజున ఎమ్మెల్యే అతి...
- కేసముద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో బాణసంచా..
- విద్యార్థుల పైకి దూసుకెళ్లిన నిప్పు రవ్వలు
- తృటిలో తప్పించుకున్న విద్యార్థులు..
- విద్యార్థుల మీద నిప్పు రవ్వలు ఎగసిపడుతున్నా వెకిలి నవ్వులు







మహబూబాబాద్, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) : ప్రజాసేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులు, తమ అధినేతల మెప్పు కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడారు. చదువుకోవాల్సిన పాఠశాల విద్యార్థులను, రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకలకు తరలించి, వారి మధ్య ప్రమాదకరమైన విన్యాసాలు చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం మార్కెట్ యార్డుల్లో బాణసంచా కాల్చడం నిషిద్ధం. కానీ, నిబంధనలను తుంగలో తొక్కి, ఎమ్మెల్యే, ఇతర నాయకులు చేతిలో 'త్రిశూలాలు' ధరించి, వాటి నుండి మతాబులు కక్కుతుండగా హల్చల్ చేశారు. ఆ దట్టమైన పొగ, భారీ శబ్దాలకు అక్కడే క్రింద కూర్చున్న విద్యార్థినులు భయంతో వణికిపోయారు. చిన్న పొరపాటు జరిగినా, పెను ప్రమాదం జరిగి ఉండేది. చిన్నారుల భద్రతను గాలికొదిలేసి, ఈ అత్యుత్సాహం అవసరమా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కేసముద్రంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వీడియోలు వైరల్‌గా మారాయి.

**విద్యాశాఖ తీరుపై విమర్శల వెల్లువ**

పాఠశాల సమయంలో విద్యార్థులను ఇలాంటి ప్రైవేట్, రాజకీయ కార్యక్రమాలకు ఎలా అనుమతిస్తారని జనం మండిపడుతున్నారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు దీనికి సమాధానం చెప్పాలంటున్నారు. బడి పిల్లలను చదువుల నుంచి మళ్లించి, నాయకుల భజన కార్యక్రమాలకు వినియోగించుకోవడం ప్రభుత్వ గజారుడుతనానికి నిదర్శనం అని విపక్షాలు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే, రేపు ఏదైనా అఘాయిత్యం జరిగితే బాధ్యత ఎవరి? ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

# రెడీ అవుతున్న కొత్త ఆర్థిక కారిడార్

ఉంది. ఇండోర్ నగరం ఉత్తర భారతదేశానికి ప్రధాన రవాణా కేంద్రంగా ఉంది. ఈ రహదారి ద్వారా హైదరాబాద్‌కు ఇండోర్‌తో నేరుగా సంబంధం ఏర్పడటం వల్ల వస్తువుల రవాణా సులభతరం అవుతుంది. ముఖ్యంగా ఫార్మా ఉత్పత్తులు, ఐటీ పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ సమయంలో ఉత్తరాది రాష్ట్రాలకు చేరవేయవచ్చు. దీనివల్ల హైదరాబాద్ పరిసరాల్లో మరిన్ని గిడ్డంగులు (గోడౌన్లు), రవాణా కేంద్రాలు ఏర్పడతాయి.

ఈ రహదారి వెంబడి కొత్త పారిశ్రామిక మండలాలు ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన బోధన్, ఎల్లారెడ్డి వంటి చోట్ల చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు. వేగవంతమైన రవాణా సౌకర్యం ఉండటం వల్ల తయారీ రంగానికి కొత్త ప్రాణం పోసినట్లవుతుంది.

హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ గురుద్వారాకు వెళ్లే భక్తులకు.. అలాగే మధ్యప్రదేశ్ వెళ్లే పర్యాటకులకు ఈ రహదారి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల పర్యాటకుల రాకపోకలు పెరిగి పర్యాటక రంగం ద్వారా ఆదాయం లభిస్తుంది. చివరిగా.. ఈ ప్రాజెక్టులో భాగంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో నిర్మిస్తున్న భారీ సొరంగాలు.. నర్మదా నదిపై వంతెనల నిర్మాణం వల్ల పనులు కొంత ఆలస్యమయ్యాయి. అయినప్పటికీ.. ఏప్రిల్ 2026 నాటికి ఈ రహదారిని ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.



# దేశంలోనే పెద్దనగరం.. హైదరాబాద్...?

- ప్రభుత్వ నిర్ణయంతో వైశాల్యపరంగా టాప్ కానుందా..?
- 27 మునిసిపాలిటీల విలీనం... వార్డుల పెంపు
- 150 నుంచి 300 వార్డులకు పెరుగుదల
- 2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో దేశంలోనే అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** హైదరాబాద్ కు మరో అరుదైన గుర్తింపు దక్కింది. దేశంలోనే తొలి నగరంగా ఖ్యాతి గడించింది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హైదరాబాద్ ఇప్పుడు ఈ గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం 150 వార్డులుగా ఉన్న హైదరాబాద్ 300 వార్డులకు పెరిగింది. అదే విధంగా కొత్తగా మరో 30 సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు గ్రేటర్ పరిధిలోకి తెచ్చారు. పరిపాలనా సౌలభ్యం తీసుకున్న ఈ నిర్ణయం రానున్న గ్రేటర్ ఎన్నికల పైన ప్రభావం చూపటం ఖాయంగా కనిపిస్తోంది. గ్రేటర్ లో వార్డుల సంఖ్య ఒకే సారి రెట్టింపు చేస్తూ తాజాగా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం అయ్యాయి. ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మహానగరం ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించింది. ఈ అరుదైన గుర్తింపు హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు ఉన్న 6 జోన్లను 12కు, అలాగే 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కొత్తగా ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజి గిరి, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ జోన్లు ఏర్పాటు చేశారు. ప్రతి 45 వేల మంది జనాభాకు ఒక వార్డు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసారు. అదే విధంగా కొత్తగా ప్రతీ జోన్ పరిధిలో అయిదు సర్కిల్ కార్యాలయాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ప్రజలు, రాజకీయ పార్టీల నుండి సుమారు 6,000కు పైగా అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. వాటన్నింటినీ పరిశీలించిన అధికారులు 40 వార్డులకు పాత పేర్లనే కొనసాగించాలని నిర్ణయించారు. కాగా, ప్రస్తుత గ్రేటర్ పాలక మండలి గడువు 2026 ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ లోపే వార్డుల పునర్విభజన , ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియను పూర్తి చేసి, కొత్త వార్డుల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, ఇప్పుడు ఈ కార్పోరేషన్ ను మూడుగా విభజించాలనే ప్రతిపాదన పైన చర్చ జరుగుతోంది. రాజకీయంగా కలిసి వచ్చే నిర్ణయాల పైన అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో.. ఒక్కటిగానే ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని అధికార పార్టీ నేతల సమాచారం. దీంతో.. తుది నిర్ణయం పైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది.

# అనుమానంతో ఉన్మాదిలా...

(మొదటి పేజీ తరువాయి)



తల్లిని కాపాడబోయిన కన్నకూతురిని చూసి కూడా ఆ తండ్రి మనసు కరగలేదు. పైగా, సాత్వికను కూడా చంపాలనే ఉద్దేశంతో ఆమెను మంటల్లోకి నెట్టివేసి అక్కడి నుండి పరారయ్యాడు. స్థానికులు వెంటనే స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో త్రినాయని ప్రాణాలు కోల్పోగా, అదృష్టవశాత్తూ కుమార్తె స్వల్ప గాయాలతో బయటపడింది. వీరిద్దరిది ప్రేమ వివాహం కావడం గమనార్హం. గతంలో భర్త వేధింపులు తాళలేక త్రివేణి పుట్టింటికి వెళ్ళిపోగా.. 'మారిపోతాను' అని నమ్మించి తీసుకువచ్చిన వెంకటేష్, ఇలా పక్కా పథకం ప్రకారం ఆమెను అంతం చేశాడు. ఈ అమానుష ఘటనపై నల్లకుంట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. 12 గంటల వ్యవధిలోనే వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. గృహ హింస, హత్య సెక్షన్ల కింద నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# అక్రమాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదం తెలపాలి. ఆ తర్వాత ఆ వివరాలు పీఎఫ్ఎంఎస్‌కు పంపుతారు. అక్కడ పరిశీలించి.. ఆమోదించిన తర్వాతే.. ఉపాధి పనులకు సంబంధించిన నిధులు విడుదల అవుతాయి. ఈ కొత్త విధానం వల్ల అక్రమాలకు చెక్ పెట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు కూడా ఉపాధి పనుల కోసం వాడిన సామగ్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఆ వివరాలను ఎంపీడీవోలకు పంపించేవారు. ఆ తర్వాత వాటిని అక్కడి నుంచి నేరుగా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కు అనుసంధానం చేసేవారు. పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్ చేసిన తర్వాత.. గ్రామ పంచాయతీల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో.. వారు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు జమ అయ్యేవి. సామగ్రికి సంబంధించి చెల్లించే బిల్లులను గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసేవారు. అయితే ఈ విధానంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు గుర్తించారు. అందుకే ఈ కొత్త మార్పులు తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే.. గతంలో ఉపాధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయకపోయినా, కేంద్రం తన వాటాను పంపించేది. దీని వల్ల పనుల్లో జాప్యం కలిగేది. ఇకపై ఈ పద్ధతి మారనుంది. ఇక మీదట.. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు మంజూరు చేశాకే.. కేంద్రం తన వాటాను విడుదల చేసేలా మార్పులు చేశారు.

# మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డు బంద్!

(మొదటి పేజీ తరువాయి)

కోడి గుడ్డు, చికెన్ ధరలు భారీగా పెరుగుతుండగా, గుడ్డు ధర ఏకంగా రూ. 8కి చేరుకుంది, కొన్ని దుకాణాల్లో రూ. 10కి కూడా విక్రయిస్తున్నారు. ఈ ధరల పెరుగుదల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనం (పీఎం పోషణ్ పథకం)పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు రూ. 6 మాత్రమే చెల్లిస్తుండగా, బహిరంగ మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరగడంతో, మధ్యాహ్న భోజనం వంట కార్మికులు గుడ్లు కొనలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు వారానికి మూడుసార్లు ఇవ్వాల్సిన గుడ్లను రెండుసార్లు మాత్రమే అందిస్తున్నారు, ఈ విషయం ప్రధానోపాధ్యాయులకు తెలిసినా ప్రయోజనం ఉండటం లేదు. కొన్ని చోట్ల గుడ్లకు బదులుగా అరటిపండు ఇస్తున్నారు. దీనికి బదులుగా ఏపీ తరహాలో ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేస్తే బాగుంటుందని, అంగన్‌వాడీ కేంద్రాలకు ఇస్తున్న విధంగానే పాఠశాలలకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రంలో దాదాపు 24 వేల పాఠశాలల్లో 17 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తీసుకుంటున్నారు, ఇందుకు 46 వేల మంది వంట ఏజెన్సీ మహిళలు పనిచేస్తున్నారు, వారికి నెలకు రూ. 3 వేల గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం బియ్యం అందించినా, మిగతా వంట సరుకులు కొనడానికి 1-5 తరగతుల పిల్లలకు రూ. 6.78, 6-10 తరగతులకు రూ. 10.17 మాత్రమే చెల్లిస్తోంది, కోడిగుడ్డుకు రూ. 6 చెల్లిస్తోంది.

అయితే ప్రస్తుతం వంట నూనె, పప్పులు, కూరగాయలు వంటి వాటి ధరలు విపరీతంగా పెరగడం, ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు కూడా సకాలంలో రాకపోవడంతో వంట కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ (అల్పాహారం) అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది, అదే సమయంలో మెనులో మార్పులతో పాటు వంట కార్మికులకు చెల్లించే మొత్తాన్ని పెంచడంపై కూడా దృష్టి సారించింది.

# అక్రమాలకు పాల్పడుతున్న అవినీతి వార్డెన్ మచ్చేందర్ ను విధుల నుండి తొలగించాలి

- మచ్చేందర్ పై విజిలెన్స్, ఏసీబీ దాడులు నిర్వహించాలి .
- సమస్యల వలయంగా మారిన వసతి గృహాలు.
- అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి - విద్యార్థి సంఘాల డిమాండ్.




**ఆర్మూర్, డిసెంబర్ 26,(పీపుల్స్ డైరీ)** బీసీ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహ వార్డెన్ మచ్చేందర్ అక్రమాలపై , విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తున్న తదితర అంశములపై శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు , (బివీఎం)జాతీయ నాయకులు శ్రీధర్ బట్టు మాట్లాడుతూ గతవారం హాస్టల్ బిల్డింగ్ పై ఉన్నటువంటి నీటి కుళాయిలను విద్యార్థుల చేత ఏలాంటి భద్రతా ప్రమాణాలు లేకుండా విద్యార్థులతో శుభ్రం చేయించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాలుగా 107 మంది విద్యార్థులు చనిపోయిన విషయం తెలిసిందే.. అలాంటి సంఘటనలన్నీ ఇలాంటి వారి వలన జరుగుతాయి అన్నారు. ఈ విషయమై అధికారులు తమకు పట్టినట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అని వారు అన్నారు. అదే విధంగా గతంలో విద్యార్థి సంఘాల నాయకులు హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని విద్యార్థులతో మాట్లాడడానికి వెళితే మీరు ఎవరు అంటూ విద్యార్థి సంఘ నాయకుల పట్ల దురుసుగా మాట్లాడడం జరిగిందని వారు అన్నారు. ఇదే కాకుండా హాస్టల్లో మిగిలిన బియ్యం సైతం పక్కదారి పట్టిస్తూ అమ్మడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా ఒక అధికారి సెలవులపై వెళితే కనీసం ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాల్సింది పోయి తనకు తానే రాజునంటూ ఎవ్వరి అనుమతి లేకుండా, ఎవరితోని అవసరం లేనట్టుగా నాలుగు రోజులపాటు ఎవరికి సమాచారం లేకుండా సెలవులపై వెళ్లడం జరిగిందని వారు అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులకు విద్యార్థులు కాస్మోటిక్ చార్జీలు ఇప్పటివరకు కూడా గత రెండు సంవత్సరాల నుండి ఇవ్వలేదని అన్నారు. గుడ్లు, స్నాక్స్, పండ్లు , స్వీట్ మెనూ ప్రకారం పెట్టడం లేదని , అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఒక రకమైన మెనూ నడుస్తే నిజామాబాద్ జిల్లాలో మాత్రం ప్రత్యేకమైన ఆహార పట్టిక నడిపిస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ సమస్యలు విద్యార్థి సంఘాలకు చెప్పుకుంటే సమస్యలు చెప్పుకున్న విద్యార్థులకు అతి కిరాతకంగా చితకబాది హుకుం జారీ చేయడం జరిగింది. వార్డెన్ మచ్చేందర్ , మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అండతో నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ నేను జీవన్ రెడ్డి మిత్రుడినీ అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు.. అంటే విద్యార్థి సంఘాలు సమస్యలపై మాట్లాడడం నేరమా? విద్యార్థులు సమస్యల గురించి చెబితే నేరమా... ? ఈ విషయాన్ని అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడం సిగ్గు చేటు . ఒక వర్కర్ స్థానంలో మరొకరిని పెట్టుకొని డబ్బులు తీసుకుంటున్నారు. ఎప్పుడు చూసినా కూడా వారి కార్యాలయంలో ఉండకుండా గైర్హాజరు అవుతారు కానీ 100% అటెండెన్స్ ని వేసుకుంటారు ఇట్లా ప్రభుత్వ జీతం పొందుతూ అధికారులను ప్రభుత్వాన్ని తప్పు దోవ పట్టిస్తున్నటువంటి ఇలాంటి అవినీతి,అక్రమ వార్డెన్లను ప్రోత్సహించడం మంచిది కాదని అన్నారు. పిల్లలకు పెట్టేటువంటి గుడ్లలో, ప్రతి పౌష్టికాహారంలో, అన్నింటిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నాణ్యతలేని బువ్వను విద్యార్థులకు అందిస్తా ఉన్నాడు. అదే సమయంలో గత సెప్టెంబర్ నుండి చలికాలం విపరీతంగా పెరిగినప్పటికీ ఇప్పటివరకు విద్యార్థులకు కప్పుకోవడానికి చెద్దర్లు ఇవ్వనటువంటి వైనం మనం చూస్తూనే ఉన్నాం. ఇది కేవలం ఒక అహంకారమైన అట్లాగే అసమర్ద ధోరణి అట్లాగే వారి నిర్లక్ష్య ధోరణికి ఇది ప్రతిబింబంగా కనబడుతోంది. ఒక వార్డెన్ గా తాను చేయాల్సినటువంటి ఏ పనులు చేయకుండా బయట ఉద్యోగ సంఘాల నాయకుల అండతోని జేఏసీ అండతో అట్లాగే రాజకీయ నాయకులు అండతోని వీరప్రగాల్బలు పలుకుతూ తనకు నచ్చిందే చేస్తూ చట్టాలను అన్నింటిని భూతగధాలు చేస్తా ఉన్నాడు. వర్కర్ల మీద అత్యంత పాశవీకంగా క్రూరంగా వ్యవహరిస్తాడు విద్యార్థుల పైన మితిమీరినటువంటి బెదిరింపులకు పరుషపదజాలంతో మాట్లాడుతూ చిన్నపిల్లలు సుదూర ప్రాంతాల నుండి తమ తల్లిదండ్రులను వదిలేసి ఇవాళ విద్యాభివృద్ధి కొరకై ఈ వసతి గృహాలకు వచ్చినప్పుడు వారికి అన్నీ తానై చూసుకోవాల్సినటువంటి వార్డెన్ వారిని ఇబ్బందులు పెట్టడం అనేది విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా నిరసిస్తున్నాం. వార్డెన్ల సంఘం అధ్యక్షుడిగా , రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ విర్రవిగుతున్నారు. జిల్లాలో పంచాయతీలు తెంపడం , సెటిల్మెంట్లు చేయడం , భూ తగాదాలు చేయడం , వీరీకి వెన్నతో పెట్టిన విద్య అయింది.. కావున విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నటువంటి వార్డెన్ మచ్చేందర్ ను అదే విధంగా తనకు సహకరిస్తున్న అటువంటి ఏబిసిడిఓ సుజయ్ వారికి సహకరిస్తున్న మిగతా ఉన్నత అధికారుల పైన చర్యలు తీసుకొని ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేసే విధంగా చొరవలు తీసుకోవాలని ఇటువంటి అధికారులు హాస్టళ్లకు పనికిరారని వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి అఖిల్, యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్, వెంకటేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజయానికి సత్కారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ల సమక్షంలో అభినందన సభ



**ఆళ్ళపల్లి డిసెంబర్ 26(పీపుల్స్ డైరీ)** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఆళ్ళపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన 9 మంది సర్పంచులు, 5 ఉపసర్పంచులు, వార్డు సభ్యులను గౌరవిస్తూ నిర్వహించిన ప్రజాప్రతినిధుల అభినందన సభ ఆళ్ళపల్లి మండల కేంద్రములో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలు అప్పగించిన బాధ్యత ను సమర్థంగా నిర్వర్తిస్తూ, గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంలో అంకితభా వంతో పనిచేయాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శాసనం అని పేర్కొన్న ఎమ్మెల్యే పాయం కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ అభినందన సభ ప్రజాప్రతినిధులు–ప్రజల మధ్య బలమైన అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామ నరసయ్య, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మహిళ అధ్యక్షురాలు గలిగ సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ మండల కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ మండల ముఖ్యనాయకులు మహిళ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

## గొల్లగూడెం పెరిక పల్లిలో గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ





**సైదాపూర్ డిసెంబర్ 26 ( పీపుల్స్ డైరీ)** సైదాపూర్ మండలంలోని గొల్లగూడెం పేరిక పల్లి గ్రామంలో శుక్రవారం రోజున గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు వెటర్నరీ అధికారి విజేందర్రావు గ్రామంలో రైతులకు నట్టల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్లు బోల్ల పరమేశ్వర్, దుస్స కుమార్. సీనియర్ నాయకులు బత్తుల సంపత్ కుమార్, మాట్లాడుతూ గొర్రెల ఆరోగ్యమే రైతులకు సంపదని ప్రతి ఒక్కరు ఈ నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేష్ వెటర్నరీ సిబ్బంది శ్రీనివాస్ వెంకటేష్ రైతులు తిరుపతి ఓదెలు పాల్గొన్నారు.

## సైదాపూర్‌లో సి పి ఐ పార్టీ సంబరాలు.....



**సైదాపూర్ డిసెంబర్ 26 ( పీపుల్స్ డైరీ)** సిపిఐ పార్టీ వందేళ్ళ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బత్తుల బాబు కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి లంకదాసరి కళ్యాణ్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు భాషవేణి శ్రీనివాస్, నలువల రవి, కొమ్ముల సమ్మయ్య, పూదూరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పొన్నం ప్రభాకర్

**ఎల్కతుర్తి డిసెంబర్ 26 ( పీపుల్స్ డైరీ)**



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపిస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ గౌడ్ చైతన్య ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా ఎదగాలని ఆ భగవంతుని కోరుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏలిగేటి ఇంద్రసేనారెడ్డి, ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సుకినే సంతాజీ, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండసుమన్ గౌడ్, పాల్గొన్నారు.

# వివాహితను లైంగిక వేధిస్తున్న వ్యక్తి కి పబ్లిక్‌గా దేహశుద్ధి చేసిన భర్త

- కాంగ్రెస్ సీనియర్ నేత ఏనుగు రవీందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా చెప్పుకునే దేవేందర్ రెడ్డి,



**నిజామాబాద్, డిసెంబర్, 26 (పీపుల్స్ డైరీ)** వివాహితపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఓ కాంగ్రెస్ నేతకు పబ్లిక్‌గా దేహశుద్ధి చేసిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో చోటుచేసుకుంది.కాంగ్రెస్ సీనియర్ నేత ఏనుగు రవీందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా చెప్పుకునే దేవేందర్ రెడ్డి, గత నెల రోజులుగా ఒక వివాహితను లైంగికంగా వేధిస్తున్నాడు.నిందితుడి టార్చర్ను భరించలేకపోయిన బాధితురాలు, చివరకు ధైర్యం చేసి తన భర్తకు జరిగిన విషయాన్ని చెప్పింది.రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న భర్త.. నిందితుడిని పట్టుకోవాలని భావించిన బాధితురాలి భర్త, బాన్సువాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో తన భార్యను వేధిస్తుండగా దేవేందర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నాడు.పట్టపగలే ఆసుపత్రి ప్రాంగణంలో రాజకీయ నాయకుడ్ని పట్టుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తన భార్యను వేధిస్తున్నాడన్న కోపంతో నిందితుడిని ఆసుపత్రి నుండి నడిరోడ్డుపైకి లాక్కొచ్చాడు. అంతా చూస్తుండగానే చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పారు.అనంతరం నిందితుడు దేవేందర్ రెడ్డిని బాధితురాలి భర్త, అతడి సన్నిహితులు రోడ్డుపై కొడుతూ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు.ఈ క్రమంలో పట్టణ ప్రధాన రహదారిపై ప్రజలందరూ చూస్తుండగానే నిందితుడికి దేహశుద్ధి చేయడంతో ఈ విషయం ఆనోటా ఈనోటా పాకి జిల్లాలో హాట్ టాపిక్ అయింది. ప్రస్తుతం ఈ సమస్య బాన్సువాడ పోలీస్ స్టేషన్కు చేరింది. అయితే, నిందితుడు అధికార పార్టీ నాయకుడికి ముఖ్య అనుచరుడు అని చెప్పడంతో ఈ విషయాన్ని ఇక్కడితోనే సర్దుబాటు చేయడానికి రాజకీయ ఒత్తిళ్లు మొదలయ్యాయని ప్రచారం జరుగుతోంది.కేసు నమోదు కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ నాయకులు బాధితురాలిని, ఆమె భర్తను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు స్థానికంగా మాట్లాడ్నుంటున్నారు. ఈ విషయంలో బాధితులకు న్యాయం జరుగుతుందా లేదా అని బాన్సువాడతో పాటు కామారెడ్డి జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# అంకాపూర్‌లో గీతాదీక్ష పరిపూర్ణం...






- యజ్ఞోత్సవాలు విజయవంతం
- రామన్నపేట చరిత్ర గ్రంథ

**రచయిత కంకణాల రాజేశ్వర్ వెల్లడి**

**ఆర్మూర్, డిసెంబర్, 26 (పీపుల్స్ డైరీ )** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యానయోగ ఆశ్రమంలో శ్రీమద్ భగవద్గీతలోని 18 అధ్యాయాల్ని సంపూర్ణంగా పఠణం చేసి గాయత్రి మృత్యుంజయ యజ్ఞాల్ని శుక్రవారం సంపూర్ణం చేశారని రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కల్తనాల రాజేశ్వర్ శుక్రవారం మీడియాతో తెలిపారు. పూర్ణాహుతితో కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. పూర్ణాహుతి పిమ్మట వైదిక ధర్మ ప్రచారకులు శ్రీధరానంద భారతి స్వామి, వేద పునీతానంద భారతి స్వామి అమృత భాషణం చేస్తూ భగవద్గీత 18వ అధ్యాయం గీతా ఉపదేశానికి పరమసారంగా నిలిచి, సన్న్యాసం మరియు త్యాగం యొక్క నిజమైన అర్థాన్ని స్పష్టంగా వివరిస్తుంది. శ్రీకృష్ణుడు కర్మలను పూర్తిగా వదిలివేయడం సన్న్యాసమని కొందరు భావిస్తారని, కానీ కర్మఫలాలపై ఆశను విడిచిపెట్టి కర్తవ్యభావంతో కర్మ చేయడమే నిజమైన త్యాగమని ఉపదేశిస్తాడు. యజ్ఞం, దానం, తపస్సు వంటి శుభకర్మలు త్యజించరానివని, అవి మనస్సు శుద్ధికి అవసరమని చెబుతాడు. త్యాగం కూడా సాత్విక, రాజస, తామస భేదాలతో ఉంటుందని వివరిస్తూ, ఫలాపేక్ష లేకుండా, అహంకారరహితంగా కర్తవ్యంగా చేయబడే సాత్విక త్యాగమే శ్రేష్ఠమని పేర్కొంటాడు. కర్మ జరిగేందుకు కర్త, కర్మ, కరణం, ప్రయత్నం, దైవం అనే ఐదు కారణాలను వివరించి, తాను కర్తననే అహంకారం లేని వాడికి కర్మబంధం ఉండదని స్పష్టం చేస్తాడు. అనంతరం జ్ఞానం, కర్మ, కర్త,బుద్ధి, ధృతి, సుఖం కూడా మూడు గుణాల ప్రకారం విభజింపబడతాయని చెప్పి, సాత్విక గుణమే ఉత్తమ మార్గమని తెలియజేస్తాడు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రుల కర్తవ్యాలు వారి స్వభావ గుణాల ఆధారంగా నిర్ణయించబడ్డాయని వివరించి, స్వధర్మాన్ని శ్రద్ధతో ఆచరించడం ద్వారానే సిద్ధిని పొందవచ్చని ఉపదేశిస్తాడు. తన కర్మలను భగవంతునికి అర్పిస్తూ, ఆసక్తి రహితంగా జీవించినవాడు బ్రహ్మసిద్ధిని పొంది, భక్తితో పరమాత్మను చేరుతాడని చెబుతాడు. చివరగా "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" అనే మహావాక్యంతో పరమశరణాగతి ఉపదేశాన్ని ఇస్తూ, అర్జునుని మోహం నశింపజేస్తాడు. అర్జునుడు తన సందేహాలు తొలగిపోయాయని, భగవంతుని ఆజ్ఞ ప్రకారం కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని ప్రకటించడంతో ఈ అధ్యాయం సంపూర్ణమవుతుంది అని అన్నారు. ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీఆర్పీలో చేరిన రిటైర్డ్ ట్రెజరీ, పంచాయతీ రాజ్ అధికారులు.





- టౌన్ అధ్యక్షురాలు జింక లావణ్య ఆధ్వర్యంలో చేరికలు.
- కండువాలు కప్పి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు.
- కమిటీల నిర్మాణం వేగవంతం చేయాలని అరుణ సూచన.
- విశ్రాంతి ఉద్యోగులు టిఆర్పీలో చేరాలని పిలుపిచ్చిన అఖిల్ పాషా.

**కరీంనగర్ డిసెంబర్ 26 పీపుల్స్ డైరీ.** కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ మహిళా టౌన్ అధ్యక్షురాలు జింక లావణ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఖజానా శాఖా కరీంనగర్ రిటైర్డ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ భోగ భాస్కర్, పంచాయతీ రాజ్ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ భూమయ్య మరియు మొహమ్మద్ ఖాలీద్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరారు. వారికి ఆన్లైన్ లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసిన అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల మరియు గ్రామ కమిటీల నిర్మాణం వేగంవంతం చేయాలని అన్నారు. జనవరి ఒకటవ తేదీలోపు కమిటీల నిర్వహణ పూర్తి చేయాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా నూతన సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. గత కొన్నేళ్లుగా అగ్రవర్ణాలు పెత్తనం చేలాయించి ప్రభుత్వ ఉద్యోగాలు పేదలైనటువంటి బిసిలకు దక్కకుండా కుట్రలు చేసారని ఈడబ్ల్యూఎస్ కోటా అక్రమ పద్దతిలో తయారు చేసి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉద్యోగాల నుంచి దూరం చేసారని మండిపడ్డారు. టీఆర్పీ పార్టీ అధికారంలోకి రాగానే మొట్ట మొదట ఈడబ్ల్యూఎస్ కోటను రద్దు చేయిస్తామని చెప్పుకొచ్చారు. ఇన్నేండ్ల అగ్రవర్ణాల పాలన బిసిలకు ఏరోజు కూడా ఎలాంటి రంగాలలోనైనా న్యాయం చేయలేదని అన్నారు. బీసీ రాజ్యాధికారం సాదించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని, దానికి గాను పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులంతా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి, బీసీ రాజ్యాధికార నిర్మాణానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి పార్టీ వెళ్తుందని, అగ్రవర్ణాల దోపిడీని అరికట్టేలా పార్టీ శ్రేణులు కష్టపడాలని తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ బలోపేతానికి ముందు వరుసలో ఉండాలని అఖిల్ పాషా సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, మహిళా టౌన్ ప్రెసిడెంట్ జింక లావణ్య, జిల్లా కార్యదర్శి షేక్ చాంద్ పాషా, జిల్లా మహిళ కార్యదర్శి ఇశ్రత్ శావాళి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడ దుస్తులు అందజేసిన కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్



**భీమం వరపల్లి డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ):** హన్మకొండ జిల్లా మోడరన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ జిల్లా కబడ్డీ క్రీడాకారులకు 12 మందికి క్రీడా దుస్తువులు అందజేసారు. ఈ సందర్భంగా పృద్వి రాజ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయిలలో ఆడాలని విద్యారంగంలో కూడా ముందుండాలని,అన్ని రంగాలలో రాణించాలని కబడ్డీ క్రీడాకారులకు మంచి క్రీడ ప్రతిభ కనబరచాలని కోరారు. ఖమ్మం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్ మోడరన్ కబడ్డీ క్రీడల్లో ఈ నెల 26,27,28 తేదీలలో జరగబోయే రాష్ట్ర క్రీడల్లో మంచి క్రీడ నైపుణ్యాన్ని కనబరచాలని జాతీయ స్థాయికి ఎదగాలని ఎక్కడున్నా క్రమశిక్షణ నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్రన్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్,జిల్లా కోశాధికారి సాతుర్ చంటి,సహాయ కార్యదర్శులు చాగంటి వెంకటేశ్వర్లు,బొల్లంపల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా పలుచోట్ల పాడి గేదెల దొంగతనాలు..

- ఆందోళనలో రైతులు...



**భీమదేవరపల్లి డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలో గత రెండు నెలలుగా పాల గేదెల దొంగతనాలు వరుసగా కొనసాగుతుండటం రైతుల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. అక్టోబర్‌లో శిఖ జేమ్స్ అనే రైతుకు చెందిన మూడు పాడి గేదెలను దొంగలు ఎత్తుకెళ్లగా, డిసెంబర్‌లో గోపాలపూర్ గ్రామానికి చెందిన కంచర్ల రాజేందర్ అనే రైతు మూడు పాల గేదెలను కొత్తపల్లి గ్రామ శివారు లోని తన కొట్టంలో దొంగిలించడం జరిగింది. తాజాగా ముత్తారం గ్రామానికి చెందిన ఏనుగు సత్తిరెడ్డి అనే రైతు గేదె బుధవారం రాత్రి దొంగతనానికి గురైనట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వరుస దొంగతనాలతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా పోలీసులు నిఘా పెంచి దొంగలను అరెస్టు చేసి రైతులను రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై రాజు మాట్లాడుతూ.. ఈ వరస పాల గేదెల దొంగతనాల జరుగుతున్న నేపథ్యంలో రైతులకు అండగా నిలుస్తామని, దీని కొరకు ప్రత్యేకమైన నిఘా టీం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.. రైతులు తమ వ్యవసాయ భూమి వద్ద సిసి నిఘ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## పర్మిషన్ లేని భారీ ఐదు అంతస్తుల బహుళ నిర్మాణం



**మేడ్చల్ పోచారం డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ)** మేడ్చల్ జిల్లా.. ఎల్బీనగర్ జోన్ పోచారం సర్కిల్ పరిధి చౌదరిగూడ వినాయక్ నగర్ లో పర్మిషన్ లేని బహుళ అంతస్తుల నిర్మాణం. పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి అందుకే అటువైపు కన్నెత్తి చూడని పోచారం సర్కిల్ అధికారులు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణానికి ఇంత వరకు నోటీసులు జారీ చేయని అధికారులు. అందుకే అటువైపు కన్నెత్తి చూడని పోచారం సర్కిల్ అధికారులు. అధికారుల చేతివాటం ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి. పర్మిషన్ జి ప్లస్ టు కట్టేది ఐదు అంతస్తుల భవన నిర్మాణం. లక్షల్లో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పర్మిషన్ లేని బహుళ అంతస్తుల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఖమ్మం సిపిఐ సభను విజయవంతం చేయాలి
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి డిసెంబర్ 26 ( పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో సిపిఐ నాయకులు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సిపిఐ జెండా ఆవిష్కరించి, అమరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ఆదరి శ్రీనివాసులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఏర్పడిన సిపిఐ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు,సమరాలు, త్యాగాలు చేసిందన్నారు. అమరుల రక్తంతో తడిసిన ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తయి రెపరెపలాడుతుందన్నారు. జనవరి 26 తేదీన ఖమ్మం లో జరిగే సిపిఐ శతవసంతాల సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సభకు 45 దేశాల కమ్యూనిస్టు నాయకులు, లౌకిక వాదులు, వామపక్ష నాయకులు, వస్తున్నారని తెలిపారు ఐదు లక్షల మందితో జరిగే శత వసంతాల సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భీమదేవరపల్లి మండల కార్యదర్శి ఆదరి రమేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గొంగల రామచందర్ రెడ్డి,కామ్రేడ్ రాగుల తిరుప తి,కామ్రేడ్ నడిగోటి సుధాకర్,కామ్రేడ్ పిట్టల రమేష్,కామ్రేడ్ ఆరెపల్లి కొమరయ్య, కామ్రేడ్ రావుల చంద్రయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**ఆళ్ళపల్లి డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ)** మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనలో భాగంగా ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవ లను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రి వార్డులో చికిత్స పొందుతున్న రోగులను కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితిలో తెలుసుకున్నారు డాక్టర్ వారి సిబ్బంది ఇస్తున్న సేవ లు వసతులు వివరంగా అడిగి తెలుసుకున్నారు,

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**ఎల్కతుర్తి డిసెంబర్ 26 ( పీపుల్స్ డైరి )** ఎల్కతుర్తి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ హాజరై జెండా ఆవిష్క రించినారు అనంతరం వారు మాట్లాడుతూ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి గులాం బతుకులు వద్దని గుత్పాలందుకో మంది బానిస బతుకులు వద్దని బంధుకై పేలింది రజాకార్లతో నాడు రణం చేసి గెలిచింది నైజామోని పైజామా ఊడిపోయే వరకు తరిమి తరిమి కొట్టింది రెపరెపలాడే ఎర్రని జెండా పీడిత ప్రజల కోసం ఎనలేని త్యాగాలు చేసి దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీసిపిఐ పార్టీకి ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఊట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ దళిత హక్కుల పోరాటాసమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మండల సమితి సభ్యులు తండ మొండయ్య వేముల కృష్ణకర్ మల్లయ్య మర్రిపల్లి తిరుమల పిన్ రెడ్డి మోహన్ రెడ్డి ఎంజాల పోచయ్య భాషిక ఐలయ్య తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ - జూనియర్ కాలేజీ జిల్లెల్ల గడ్డ హాస్టల్ ని సందర్శన......

- సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చెర్మెన్ కేడం లింగమూర్తి.......





**హుస్నాబాద్,డిసెంబర్ 26, (పీపుల్స్ డైరీ ):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో ని జిల్లెలగడ్డ గ్రామ పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలుర వసతి గృహం నందు నీటి అసౌకర్యం వల్ల విద్యార్థులు వసతి గృహ పక్కన ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆరుబయట స్నానాలు చేస్తున్న విషయం తెలుసుకొని ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి వసతి గృహాన్ని సందర్శించి ప్రిన్సిపాల్ రాజుని కలిసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. 20వేల నీటి సామర్థ్యం గల ట్యాంకు ఉన్నదని, మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని, బోరు ఉన్నా కూడా దానికి హ్యాండిల్ లేదని కళాశాల ప్రిన్సిపాల్ రాజు వివరించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, మంత్రి పిఏ దృష్టికి తీసుకెళ్లినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. అదనంగా 20 వేల నీటి సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకును, బోరుకు హ్యాండిల్ ను, మూడు అదనపు తరగతి గదులను త్వరితగతిన పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారని తెలిపారు. మిర్జాపూర్, బల్లు నాయక్ తండ, జిల్లుల గడ్డ గ్రామ సర్పంచులు ఈ వసతిగృహ సౌకర్యాల కొరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నీటి సౌకర్యార్థం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహ విద్యార్థులకు మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా త్వరగా పనులు చేపట్టి నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వారి వెంట జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ మరియు జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరించిన వీణవంక మండల్ కార్యదర్శి రాంగోపాల్



**వీణవంక డిసెంబర్ 26( పీపుల్స్ డైరీ)**మండలకేంద్రం లోజెండా ఆవిష్కరించిన సందర్బంగాఆయన మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాలుగాకార్మికుల, రైతుల, విద్యార్థి, యువజనుల పక్షాన మహోతరమైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన చరిత్ర సిపిఐ కి ఉందని. హైదరాబాద్ సంస్థానంలో రాచరిక పాలన అంతముందించి ప్రజాస్వామ్య పరిపాలనకు నడుం బిగించిన సిపిఐ పార్టీ అశేష త్యాగాలను చేసింది. ఉరికొయాలను ముద్దాడింది. ప్రపంచం గర్వించే విధంగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచే విధంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది సిపిఐ పార్టీ దున్నేవాడికి భూమి కావాలని ప్రభుత్వం ప్రజలందరికీ కనీస అవసరాలు అయినా కూడు, గూడు ,గుడ్డ ఏర్పాటు చేయాలని కొట్లాడిన పార్టీ ఎజెండా నీ ప్రభుత్వాల ముందు పెట్టీ వాటిని సాధించడంలో క్రియాశీలకమైన పాత్ర సిపిఐ పార్టీ పోషించింది. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్ భారతదేశా రాజకీయాలకు ఎర్రజెండానే ప్రత్యామ్నాయమని, రానున్న రోజుల్లో మండలంలో గ్రామ గ్రామాన సిపిఐ ని విస్తరిస్తామని ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నామని వారు తెలిపారు.

# కేసీఆర్ తెలంగాణ తీసుకురాకుంటే రేవంత్ సీఎం అయ్యేవాడా





- సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దెబ్బకు.. కాంగ్రెసోళ్లకు భయం పట్టుకున్నది.
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార సంఘాల ఎన్నికలు పెట్టాలంటేనే వణికిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు ప్రజా మద్దతుతో సిద్ధంగా ఉంది
- రెండేండ్లలోనే తెలంగాణను నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా
- డిసెంబర్ చివరి వారంలో ఇచ్చే యాసంగి రైతు బంధును
- శాటిలైట్ మ్యాపింగ్ సాకుతో ఎగ్గొట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- మాజీ సీఎం కేసీఆర్ పై మాట్లాడిన బాష..నీచపు, దిగజారుడుగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- రంగులు వేసుకునే రేవంత్ రెడ్డికి, సీఎం హోదా వస్తే తనవృత్తి బాష మారుతుందా
- నియోజకవర్గాల పునర్విభజన ఇప్పుడే జరగదు.. నేను హుస్నాబాద్ గడ్డమీది నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృతంగా సేవలు అందిస్తా
- సీఎం, మంత్రులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 26** నాడు చావు నోట్లో తలపెట్టి, స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, గల్లీ నుంచి ఢిల్లీని ఒక్కటి చేసి ఉవ్వెత్తున ఉద్యమించిన, మాజీ సీఎం కేసీఆర్, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను తీసుకురాకుంటే ఈరోజు, సీఎం స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చునేవాడా ఒకసారి ఆలోచన చేసుకోవాలని, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్త ృతస్థాయి సమావేశంలో సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు. సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హరీష్ రావు లను లక్ష్యంగా చేసుకొని ఇష్టానుసారంగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం ఒక ప్రెస్ మీట్ పెడితేనే ఉలిక్కి పడ్డ కాంగ్రెసోల్లకు, కేసీఆర్ ప్రజా క్షేత్రం లోకి వస్తే, కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అవుతుందని, సీఎం రేవంత్ రెడ్డి భావించి, నీచపు భాషను ఉపయోగించాడని పేర్కొన్నారు. నక్కకు పులి రంగు వేస్తే, వర్షం కురిసి రంగు వెలిశాక నక్క తన స్వభావాన్ని చాటుతుందని కానీ రంగు వేసినంత మాత్రాన పులి కాలేదన్నారు. రాజకీయాల్లో హుందాతనంగా ఉండాలి కానీ, నీచానికి, దిగజారి పోయి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం అనుకోవాలా లేదా లేబర్ అనుకోవాలా అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలని సవాల్ విసిరారు. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెసోళ్ల కు భయం పట్టుకుందన్నారు. పంచాయితీ ఎన్నికల్లో గులాబీ సైనికులు చేసిన పోరాట ఫలితమే కాంగ్రెస్ను భయపడేలా చేసిందన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార ఎన్నికలు ఈ ప్రభుత్వం నిర్వహించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోందన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్, సహకార ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని పార్టీ క్యాడర్కు దిశా నిర్దేశం చేశారు. అభివ ృద్ధి చేసుకున్న తెలంగాణను, రెండేళ్లలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఘోరంగా నాశనం చేసిందని, కాంగ్రెస్ అవినీతి పాలనతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని ఆరోపించారు. తెలంగాణను కాంగ్రెస్ నాశనం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, కాంగ్రెస్ ను అడుగడుగునా అడ్డుకొని, అవినీతి అక్రమాలను ప్రజల్లో తీసుకొని ఎండగడతామని హెచ్చరించారు. డిసెంబర్ చివరి వారంలో ఇచ్చే యాసంగి రైతుబంధును శాటిలైట్ మ్యాపింగ్ సాకుతో ఎగ్గొట్టే కుట్రను కాంగ్రెస్ సర్కారు చేస్తుందని దీన్ని రైతులు గమనించాలన్నారు. ఎన్నికల అప్పుడే కాంగ్రెస్ సర్కారు రైతుబంధు వేస్తుందని అర్థం అయిపోయిందన్నారు. సీఎం హెూదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని దిగజారి మాట్లాడడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ చావును కోరుకోవడం శాపనార్థాలు పెట్టడం అది చేతకానోడు మాట్లాడే భాషగా పరిగణించారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషలోనే తాము జవాబు ఇవ్వగలమని కానీ, తమకు విజ్ఞత, సంస్కారం ఉందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ లేవనెత్తిన అంశాలపై జవాబు చెప్పలేక ప్రజలను తప్పుదారి పట్టించే మైండ్ గేమ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పడ్డదని ప్రజలు యువకులు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను గమనించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీని శ్రీరామరక్ష అని, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వమే కొండంత అండ అని అభిప్రాయపడ్డారు. గత పది ఏళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు ప్రజలు ఎదుర్కోలేదని కాంగ్రెస్ వచ్చాక సగటు జీవి బ్రతకాలంటే కష్టతరంగా మారిన అంశాలను గుర్తు చేశారు. అందుకే రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ మున్సిపల్ సహకార ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే జవాబు ఇవ్వాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో జరగదని తాను హుస్నాబాద్ ను వదిలిపెట్టి వెళ్ళిపోతానని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లో అపోహలు పుట్టిస్తున్నారని తాను ఇదే గడ్డమీద నుంచి హుస్నాబాద్ ప్రజలకు అందుబాటులో ఉండి విస్త ృతంగా సేవలను అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు, మండల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లంతకుంట డిసెంబర్ 26 పీపుల్స్ డైరీ:** ఈరోజు హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గింగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన%శీ% మేమేంటోను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ ని కలిసి ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో జరిగే ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. తిరుపతి దేవస్థానం లడ్డును కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిసెల పరమేష్, గోలి కిరణ్ ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## హఠాత్మరణం చెందిన కుర్ర పోచమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**జమ్మికుంట, డిసెంబర్ 26, పీపుల్స్ డైరీ.** కోరపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం కుర్ర పోచమ్మ, హఠాత్తుగా మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న కోరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరవేన శ్రీనివాస్ యాదవ్,బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందుల చందు, పుల్లూరి రాజేష్ తదితరులు పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. కష్టసమయంలో పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు.

## విద్యార్థికి మెరుగైన సేవలు అందించాలి

### పర్యవేక్షణ అధికారికారిని శోభారాణి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26, పీపుల్స్ డైరీ:** తెలకపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న బాలిక భానును మెరుగైన వైద్య సేవలకై నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో బాలికకు చికిత్సను అందజేస్తున్నారని కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు. శుక్రవారం బాలికకు వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చి డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఘనమైన త్యాగాల చరిత్ర సిపిఐది

- భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి నూరేళ్ళు
- ప్రజా రాజ్యం కొసం పోరాటాలే మార్గం
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 26** దేశంలో ప్రజా రాజ్యం స్థాపన కొసం పోరాటాలే మార్గమని సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు.
హుస్నాబాద్ మండల కేంద్రంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 ఏళ్ల వార్షికోత్సవం సందరరేగా గడిపె మల్లేశ్ ఎర్రజెండాను ఆవిష్కరించిన సందరరేగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిరవేంచి దేశ సంపూర? స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మెట్ట మొదటి రాజకీయ పార్టీగా చరిత్ర సృష్టించి దేశ స్వాతంత్ర్యం సాధనకై ప్రాణ త్యాగాలతో కూడిన అనేక ప్రజా పోరాటాలు చేసిందని గడిపె మల్లేశ్ అన్నారు. స్వాతంత్ర్యం కొరకు ప్రజా ఉద్యమ పోరాటాలకు పిలుపునిచ్చిన ఎం.ఎన్.రాయ్.ఎస్.ఏ. డాంగే.ముజఫర్ అహ్మద్. నళిని గుప్తా.పౌకాత్ ఉస్మాని.సింగారి వేలు చెట్టియర్ మొదలగు తొలితరం 31 మంది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులపై తప్పుడు ఆరోపణలతో 1923లో పెషావర్ కుట్ర కేసు 1924లో కాన్పూర్ కుట్ర కేసు 1927లో మీరట్ కుట్ర కేసు పెట్టి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించి జైల్లో నిర్బంధించి మరి కొంత మందికి ఉరిశిక్షలు విధించారని అయినప్పటికీ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సిపిఐ నిర్విరామంగా మహత్తర పోరాటాలు నిర్వహిస్తున్నా నేపధ్యంలో ఉద్యమాలను గుర్తించిన మేధావులు. అభ్యుదయ భావాలు కలిగిన యువతీ యువకులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేస్తున్న ప్రజా పోరాటాల వైపు అకర్షితులై లక్షలాది మంది పోరాటాల్లో పాల్గొని భారతదేశంలోని సంస్థానాలను దేశంలో విలీనం చేయాలని నిర్వహించిన పోరాటంలో ప్రధాన పాత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేనని గడిపె మల్లేశ్ అన్నారు.దేశంలో అతిపెద్ద దైన నిజాం



సంస్థానంలో ప్రజలను విముక్తి చేయడానికి భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ నిర్వహించిన మహత్తరమైన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణను నిజాం పాలల నుండి విముక్తి చేశారని గడిపె మల్లేశ్ అన్నారు.అనంతరం సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ మాట్లాడుతూఅలాగే కేరళ రాష్ట్రంలో పున ప్ర-వాయేలార్ బెంగాల్లో తేబాగా పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వంలో జరిగాయని జాతీయ స్వాతంత్ర్యం ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించిందని శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి కార్మికులకు 8గంటల పనిదినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత. సామాజిక భద్రత కోసం పోరాడుతూనే కార్మిక చట్టాల సాధనకై కార్మిక వర్గం నిర్వహించిన పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచి 44 కార్మిక చట్టాల సాధనలో సిపిఐ తన వంతు పాత్ర నిర్వహించిందని జాగీర్ సత్యనారాయణ అన్నారు.రైతు సంఘాల ద్వారా దున్నేవానికి భూమి అనే నినాదంతో పాటు. న్యాయమైన ధరల కోసం పోరాటాలు నిర్వహించిమహిళ సంఘాలు విద్యార్థి సంఘాలు,యువజన సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి దోహద పడిందని 1936 నుండి సిపిఐ ప్రధాన కార్యదర్శి పి.సి.జోషి నాయకత్వంలో నిర్వహించిన పోరాటాలలో అనేక మంది చిత్రహింసల పాలై జైల్లకు వెళ్లి వేలాది మంది ప్రాణాలు త్యాగం చేసిన సిపిఐ సుదీర ఘ పోరాటాల అనంతరం స్వాతంత్రం వచ్చిన తర్వాత పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా తన వంతు పాత్రను నిర్వహించి అనేక భూసంస్కరణలను సాధించి అమలులోకి తెచ్చిందని భాష ప్రాయుక్తా రాష్ట్రాలను సాధించి పంజాబ్ కాశ్మీర్లలో ఏర్పాటు వాదులకు వ్యతిరేకంగా సెక్యులర్ భారత్ కోసం పోరాటాలను నిర్వహించి ప్రభుత్వం అనుసరించిన అలీన విధానానికి అండగా నిలబడి దేశంలో సుమారు 400 సంస్థానాలు రాజా భరణాల రద్దు కోసం పోరాడి సాధించి 2004లో యూపీఏ ప్రభుత్వానికి సంపూర? మద్దతునిచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, రెండవ లేబర్ కమిషన్ రద్దు అనే చట్టాలను సాధించటంలో సిపిఐ క్రియాశీల ఘనమైన పాత్ర నిర్వహించిందిని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం.పి.ఎఫ్.ను 8.33 శాతం నుండి 12 శాతానికి పెంచి ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలతో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా తెచ్చిన మూడు రైతు చట్టాలను కార్మికుల హక్కులు హరించే 4 కార్మిక కోడులను విద్య కార్పోరేటి కరణ చేసే కుట్రలో భాగంగా నూతన విద్యా చట్టాన్ని,విద్యుత్, టెలిఫోన్ చట్టాన్ని తేవడంతో పాటు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయడంలో దేశంలో నిరు ఉద్యోగాన్ని పెంచుతున్నాని జాగీరు సత్య నారాయణ ధ్వజమెత్తారు. ప్రజా పంపిణీ వ్యవస్థను రద్దు ప్రజా రవాణా రద్దు లాంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నది. సెన్సు రిలయన్స్ విధానంతో దేశీయ పరిశ్రమలను కాపాడుకోవడం సిపిఐ విధానం ముఖ్యంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడటం చిన్న తరహా మధ్యతర పరిశ్రమలు కాపాడే విధానాలకై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమాలు చేస్తున్నది. ఎఫ్.డి.ఐ. ప్రైవేటీకరణ విధానాలతో కార్పొరేట్ కంపెనీలలో గుత్త పెట్టుబడి కంపెనీలు అభివ ృద్ధి చెంది చిన్నతరహా పరిశ్రమలను. మధ్యతర పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అనుబంధ సంస్థలుగా మార్చి ఈ పరిశ్రమల స్వాతంత్రాన్ని కబళిస్తాయి కాబట్టి ప్రైవేటీకరణలను వెంటనే ఆపివేయాలని మధ్యతర చిన్న తరహా పరిశ్రమలను కాపాడాలని సిపిఐ నిరంతరం ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షురాలు జంగ విజయ,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పిట్టల ప్రసాద్మౌటం బాలయ్య,నీలం పాపిరెడ్డి,పుదరి రఘుపతి,శివరాత్రి మల్లయ్య,వంగోజు భాస్కరా చారి,ఇజ్జగిరి కిష్టయ్య,ఇంద్రాల మల్లయ్య,ఎండి అక్బర్,దొంతరవేని రాజవ్వ,జాగిరి లక్ష్మి, దుద్దేడ రాజయ్య,జాగిరి సాయి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పరిహారం 'అణు'వంతేనా?



భారత రూపాంతరీకరణకు ఉద్దేశించిన 'అణు శక్తి స్థిర వినియోగ-పురోగతి బిల్లు (శాంతి) 2025'కు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపింది. ఇది అణు శక్తికి సంబంధించి మూడు కీలక అంశాలపై చిరకాలంగా ఉన్న చర్చను మళ్లీ రేకెత్తించింది. అవి: అణుశక్తి అభివృద్ధి-నియంత్రణబీ ప్రమాదాలు సంభవించిన పుడు సివిల్ లయబిలిటీబీ అణు శక్తి ఉత్పాదనలో ప్రైవేటు భాగస్వామ్యం. అటామిక్ ఎనర్జీ చట్టం (1962), సివిల్ లయబిలిటీ-న్యూక్లియర్ డ్యామేజ్ చట్టం (2010) స్థానంలో ఈ కొత్త చట్టాన్ని తెచ్చారు. అణుశక్తి అభివృద్ధి - వినియోగానికి 1962 నాటి చట్టం వీలు కల్పిస్తే, అణు ప్రమాదాలు సంభవించిన పక్షంలో బాధ్యత వహించడం, పరిహారం చెల్లించడా నికి సంబంధించి ఒక చట్రాన్ని 2010 నాటి చట్టం అందించింది.

### స్వతంత్ర నియంత్రణకు సుముఖం కాదా?

విద్యుదుత్పాదనకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు (ఎస్ఎంఆర్) అందుబాటులోకి రావడం, 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యు దుత్పాదన గడించాలనే ఆశావహ లక్ష్యసాధనకు ప్రైవేటు రంగ భాగస్వామ్యం అవసరమవడం అనే రెండు కారణాల రీత్యా కొత్త చట్టం అవసరమైందని ప్రభుత్వం వివరించింది. అణు విద్యుదుత్పాదనలో ప్రైవేటు రంగానికి ద్వారాలు తెర వాలని ప్రభుత్వం నిర?యించడంతో... నియంత్రణ, లయబిలిటీ చట్రాలు రెండూ అత్యంత ముఖ్యమైనవిగా పరిణమించాయి. అవి రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నవి. నియంత్రణకు సంబంధించి కొత్త చట్టం యథాతథ స్థితినే కొనసాగించింది. అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఏఈఆర్బీ) గతంలో మాదిరిగానే పని చేస్తుంది. అణుశక్తి అభివృద్ధి మొగ్గ తొడుగుతున్న 1960లలో, రేడియేషన్ సదుపాయాలలో రేడియేషన్ సురక్షణను అమలుపరచేందుకు, అటామిక్ ఎనర్జీ శాఖ (డీఏఈ)కు వెలుపల డైరెక్టరేట్ ఆఫ్ రేడియేషన్ ప్రొటెక్షన్ (డీఆర్పీ) ఏర్పాటు చేశారు. హోమీ భాభా తర్వాత అణుశక్తి శాఖ బాధ్యతలు చేపట్టిన విక్రమ్ సారాభాయ్, స్వతంత్ర అణుశక్తి నియంత్రణ సంస్థ (ఏఈఆర్ఏ) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారుగానీ, ఆ భావన అమలుకు నోచుకోక ముందే, ఆయన కన్నుమూశారు. ఆయన వారసుడు హోమి ఎన్.సేత్నా ఏఈఆర్ఏ ఆలోచనను పక్కనపెట్టి, డీఆర్పీని కొనసాగించాలని నిర?యించారు. రాజా రామన్న 1983లో నియంత్రణ సంస్థ (ఏఈఆర్బీ)కు పచ్చ జెండా ఊపారు. కానీ, అది ఇతర రంగాలలోని అదే రకమైన సంస్థలలాగా పూర్తిగా స్వయం ప్రతిపత్తి కలిగినది కాదు. ఈ 2025 చట్టం కూడా ప్రస్తుత ఏఈఆర్బీ చట్రాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపింది. స్వతంత్ర నియంత్రణ సంస్థ ఆలోచనకు అణుశక్తి వ్యవస్థ సానుకూలంగా లేదని స్పష్టమవుతోంది. అణుశక్తి శాఖ పరిధిలోనే ఏఈఆర్బీ పనిచేస్తున్నప్పటికీ, గతంలో అది నీళ్ళు నమలకుండా పనిచేసిన దాఖలాలు లేకపోలేదు. వివిధ సందరాలేలో నియమాల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించినపుడు ఏఈఆర్బీ-ముఖ్యంగా ఎ. గోపాలక ృష?న్ అధ్యక్షుడిగా ఉన్నపుడు-విద్యుదుత్పాదన కేంద్రాలు, ఇతర సంస్థలపై ఆంక్షల రూపంలో కొరడా ఝుళిపించింది. పరిహారానికి పరిమితులా?

ఇపుడు ప్రైవేటు రంగానికి ద్వారాలు తెరుస్తున్నారు కనుక, నిజాయతీగా పనిచేసే, సాంకేతికంగా బలోపేతమైన స్వతంత్ర వ్యవస్థ అవసరం ఉంది. దేశ పురోగతి ముసుగులోనే అయినప్పటికీ, ఏఈఆర్బీ యథాతథ స్థితిని కొనసాగించడం శుభ సూచకం కాదు. ప్రైవేటు రంగాన్ని అనుమతించిన అంతరిక్ష రంగంలో కూడా ప్రభుత్వం స్వతంత్ర నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడానికి బదులుగా ఇన్-స్పేస్ పేరుతో, ఏ ఎండకా గొడుగు పట్టే సంస్థనే స ృష్టించింది. ఒక విధానాన్ని ప్రోత్సహించే, నియంత్రించే రెండూ ఒకే చూరు కింద ఉండకూడదన్నది మూలసూత్రం కావాలి. అణు దురెటనలు సంభవిస్తే కలిగే నష్టానికి లయబిలిటీ విషయంలో నియంత్రణ సంస్థ ఎలా వ్యవహరిస్తుందన్నది ప్రశ్న. నియంత్రణ కఠినంగా లేకపోతే, ప్రమాదాలకు తావు ఇచ్చినట్లు అవుతుంది. లయబిలిటీకి సంబంధించి అంతర్జాతీయంగా పాటించే నియమాలు చాలా సంక్లిష్టంగా ఉంటాయి. జాతీయ చట్టాలు కూడా వాటికి అనుగుణంగా రూపొందాలి. అణు ప్రమాదం సంభవించిన చోట మూడవ పక్షానికి పరిహారం చెల్లించే బాధ్యత న్యూక్లియర్ ఇన్‌స్టలేషన్ ఆపరేటర్ పైనే ఉంటుందని అంతర్జాతీయ కట్టుబాట్లు చాలా వరకు నిర్దేశిస్తున్నాయి. ఇక్కడ న్యూక్లియర్ ఇన్‌స్టలేషన్ అంటే న్యూక్లియర్ రియాక్టర్ కిందనే లెక్క. కానీ, ఇతర సదుపాయాలున్న న్యూక్లియర్ సైట్ వద్ద కూడా దురెటన సంభవించవచ్చు. లయబిలిటీని అనేక అంశాలు నిర?యిస్తాయి. ప్రస్తుత చట్టంలో పరిహారంపై రూ. 3,000 కోట్ల పరిమితి విధించడం, దాన్ని న్యూక్లియర్ ప్లాంట్ ప్రదేశంతో ముడిపెట్టడం అసంబద్ధం. చిన్న రియాక్టర్లకు (150 మెగావాట్ల నుంచి 750 మెగావాట్ల ఉత్పాదన సామర్థ్యం ఉన్నవి) లయబిలిటీని మరీ తక్కువగా రూ. 300 కోట్లుగా నిర?యించారు. ఇక 150 మెగావాట్ల కన్నా తక్కువ సామర్థ్యం ఉన్నవాటికి కేవలం రూ. 100 కోట్లనే నిర?యించారు. చిన్న మాడ్యులర్ రియాక్టర్లను ప్రోత్సహిస్తున్న సంస్థలను మచ్చిక చేసుకునేందుకే అలా తేటతెల్లమవుతోంది. హెచ్చు సామర్థ్యమున్న భారీ అణు విద్యుదుత్పాదన కేంద్రాలను నెలకొల్పేందుకు పెద్ద మొత్తాలలో పెట్టుబడులు అవసరమవుతాయి. అవి నిర్మాణం పూర్తి చేసుకుని, ఉత్పాదన ప్రారంభించేందుకు సమయం కూడా ఎక్కువ పడుతుంది. అణు విపత్తులలో లయబిలిటీ చట్రాన్ని సడలించడం ద్వారా, మాడ్యులర్ రియాక్టర్ల వల్ల పెద్ద నష్టం ఉండ బోదని ఆ పరిశ్రమ నమ్మించే ప్రయత్నం చేస్తోంది. లయబిలిటీలను వర్గీకరించడం ద్వారా కొత్త చట్టం ఆ పరిశ్రమను సంత ృప్తి పరచింది.

### భోపాల్ దురెటన పాఠాలు నేర్చుకున్నామా?

అణు రియాక్టర్ల వద్ద (అణు ఇంధన వలయ సదుపాయాలతో కూడుకుని) తలెత్తే ప్రమాదాలను కొత్త చట్టం నిర్వచించి, లయబిలి టీలను కూడా నిర?యించింది. కానీ, 'అణు సదుపాయాలు'గా నిర్వ చించిన చోట్ల ప్రమాదాలు సంభవిస్తే, లేదా అణు ధార్మికత వెలు వడితే ఏమిటన్న దానిపై మౌనం వహించింది. అలాంటి పరిస రాలలో ఏదైనా సంభవిస్తే ఆ నష్టాలకు పరిహారం చెల్లించే బాధ్యత ఎవరిది? 'న్యూక్లియర్ డ్యామేజీ' అనే దానికి మాత్రం చట్టంలో విస్త ృతార్థం ఇచ్చారు. ప్రాణ నష్టం, గాయపడటం, ఆస్తి నష్టం, ఆర్థిక నష్టం, అణు ప్రమాదం వల్ల దెబ్బతిన్న పర్యావరణాన్ని పునరుద్ధరించేందుకు అయ్యే వ్యయం అంటూ దానిలో చాలా వాటిని చేర్చారు. కానీ, లయబిలిటీ పరిమితిని మాత్రం రూ. 100 కోట్ల నుంచి రూ. 3,000 కోట్లుగా పేర్కొన్నారు. 2010లో సంభవించిన సముద్ర ప్రమాదానికి గానూ బ్రిటిష్ పెట్రోలియం సంస్థ 65 బిలియన్ డాలర్లు చెల్లించింది.

## ఎక్స్ ప్రెస్ వే పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాందోళన






**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 26** పట్టుమని రెండు పదుల వయసు కూడా సరిగ్గా నిండ లేదు.... మూతి మీద సరిగ్గా మీసం మొలవక పోయినా కల్లు తాగిన కోతుల్లా రెచ్చిపోయారు. కారులో షికారుకు అన్నట్లుగా బయలుదేరిన యువకులు ఎక్కి పీవీ ఎక్స్ ప్రెస్ వే రయ్ రయ్ మంటూ దూసుకెళ్లారు. అంతటితో ఆగకుండా కల్లు తాగిన కోతుల్లా రెచ్చిపోయి విచక్షణ కోల్పోయిన యువకులు కారులో నుండి క్రాకర్స్ కాలుస్తూ హంగామా సృష్టించారు.యువకుల పిచ్చి చేష్టలతో ఎక్స్ ప్రెస్ వే పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. యువకుల పిచ్చి చేష్టలను మొబైల్ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వీడియో కాస్త వైరల్ కావడంతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు.... వీడియో ఆధారంగా నిందితుల ఆట కట్టించి శ్రీకృష్ణ జన్మస్థానానికి తరలించారు. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది.రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం తెల్లవారుజామున హోండా అమేజ్ కారు(నంబర్ టీజీ 11, ఏ 9177) లో ఆరాంఘర్ నుండి మెహదీపట్నం వైపు పీవీ ఎక్స్ ప్రెస్ వే పై బయలుదేరిన ముగ్గురు యువకులు పిచ్చి చేష్టలతో ప్రయాణికులను హడలెత్తించారు. కల్లు తాగిన కోతుల్లా రెచ్చిపోయిన యువకులు..... స్పీడ్ గా వెళ్తున్న కారులో నుంచి పైకి క్రాకర్స్ పేలుస్తూ హంగామా సృష్టించారు. తెల్లవారుజామున 4:30 నుండి ఐదు గంటల వరకు యువకుల పిచ్చి చేష్టలు కొనసాగాయి.ఆ సమయంలో వెనకాలే వస్తున్న ప్రయాణికులు యువకుల పిచ్చి చేష్టలతో ఒక్కసారిగా హడలెత్తిపోయారు. ఈ మేరకు కొందరు ప్రయాణికులు యువకుల హంగామాను తమ మొబైల్ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సీఐ రాజు ఆధ్వర్యంలో నిందితుల ఆట కట్టించి అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కారు డ్రైవర్ షేక్ అబ్దుల్ రజాక్ (20), అబ్దుల్ సమీ (22), సయ్యద్ మోసిన్ (23) ను అరెస్టు చేసి వారు ఉపయోగించిన కారును సీజ్ చేసినట్లు ట్రాఫిక్ సీఐ సీహెచ్ రాజు వెల్లడించారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ప్రమాదకరంగా వాహనాన్ని నడపడంతో పాటు నడుస్తున్న కారులో క్రాకర్స్ కాలుస్తూ ఎక్స్ ప్రెస్ వే పై తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కేసును రాజేంద్రనగర్ లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ రాజు ప్రకటించారు. ఇకముందు పీవీ ఎక్స్ ప్రెస్ వే పై ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు హెచ్చరించారు.

## ఘనంగా జవహర్ నగర్ సిపిఐ 101 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జవహర్ నగర్, (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 26 :** కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ అన్నారు. సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్ నగర్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సిపిఐ కాప్రా మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి నగర్ లోని సిపిఐ కార్యాలయం వద్ద ఎర్రజెండాను సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ ఉమామహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విఎస్ బోస్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఖాన్ పూర్ లో సిపిఐ ఆవిర్భవించిన నాటి నుంచి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులు కర్షకుల హక్కుల కోసం చట్టసభల్లో చట్టాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐదని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాల్లో అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణాలు పొందారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేసిన చరిత్రను వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని అన్నారు. సిపిఐకి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వచ్చే నెల జనవరి 18న ఖమ్మం లో నిర్వహించనున్న సజాతి ముగింపు చోళ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్మికులు కర్షకులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్, మేడ్చల్ జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింలు, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల లత, విస్వరూప నాయక్, గిరి ప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి కొండా సత్యం సాగర్, సిపిఐ కాలనీ కార్యదర్శి రాజు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఏ ఎల్లయ్య, కే కురుమయ్య, బి రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ వంద సంవత్సరాల సందర్భంగా కేక్ కట్ చేశారు. అలాగే సిపిఐ పార్టీలో పలువురు యువకులు చేరికలు పొందారు. తోటపల్లి సాయి కిరణ్, పి చిరంజీవి, వరుణ్ యాదవ్ సిపిఐ పార్టీలో చేరారు.




## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన మంగ్రాస్ పల్లి కాంగ్రెస్ నాయకులు

- నూతన గ్రామపంచాయతీ అభివ ృద్ధి, రాజకీయ పరిణామాలపై మాట ముచ్చట

**వికారాబాద్ జిల్లా (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 26 :** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, రాజకీయ క్షేత్రంలో గెలుపు ఓటములు సహజమాని ఓడినా గెలిచినా ప్రజలకోసం పనిచేస్తు ప్రజల్లో మమేకమై ఉండాలని, బంట్వారం మండలంలో నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పాటైన మంగ్రాస్ పల్లికి అన్నివిధాలుగా అండగా ఉంటానని, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రేవంత్ రెడ్డి సారద్యంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివ ృద్ధి ఫలాలు అందకి అందేలా గ్రామస్థాయిలో క ృషి చేయాలనీ, మొదటి నుండి ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంగ్రాస్ పల్లి సంపూర? మద్దత్తు ఇచ్చేదని మీ గ్రామ ప్రజలపై ప్రత్యేకమైన ప్రేమ ఉందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేగరి నర్సిములు, హనుమంతు, పంజుగుల బాలయ్య, మల్లేశం, రుకుమోద్దిన్, వడ్ల నర్సిములు, కావలి అనంతి, యువ నాయకులు సాయిని లక్ష్మికాంత్ రెడ్డి, నాజీమ్, కావాలి జగదీశ్వర్, సాయిని బల్వంత్ రెడ్డి, బేగరి శ్రీనివాస్, క ృష? కాంత్, వడ్ల శేఖర్, పంజుగుల నరేందర్, బాల్ రాజు, అంజిలయ్య, బేగరి నరేందర్, పంజుగుల ప్రవీణ్ కుమార్, వడ్ల నగేష్, పీలారం మధు కుమార్, మొద్గుంపురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు

- సీఎం రేవంత్ రెడ్డి తోపాటు మంత్రి పొన్నం, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తీగల శివ ముదిరాజ్ కృతజ్ఞతలు
- శంషాబాద్ సర్కిల్ లో వార్డుల సంఖ్యను పెంచాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి




**శంషాబాద్ ,(పీపుల్స్ డైరీ) డిసెంబర్ 26** శంషాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ నేత, సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా శంషాబాద్ మున్సిపాలిటీని ప్రత్యేక జోన్ గా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తీగల శివ ముదిరాజ్ కృతజ్ఞతలు చెప్పారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసిన ప్రభుత్వం చార్మినార్ జోన్ లో కలపడం పట్ల అన్ని వర్గాల ప్రజలు కలత చెందారని ఆయన పేర్కొన్నారు. శంషాబాద్ జోన్ గా అవతరించడానికి అన్ని అర్హతలు ఉన్న నేపథ్యంలో ప్రత్యేక జోన్ గా ప్రకటించాలని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారని తీగల శివ ముదిరాజ్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సైతం ఈ విషయంపై గ్రేటర్ హైదరాబాద్ కౌన్సిల్ సమావేశంలో సైతం గట్టిగా వాదించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు సైతం మంత్రి పొన్నం ప్రభాకర్ తో శంషాబాద్ జోన్ సమస్యను గూర్చి వివరించడం జరిగిందన్నారు. ఈ తరుణంలో అటు ప్రజలు, ఇటు కాంగ్రెస్ ననేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కచ్చితంగా శంషాబాద్ ప్రాంతాన్ని జోన్ గా ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా శంషాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక జోన్ గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తీగల శివ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

### శంషాబాద్ లో వార్డుల సంఖ్యను పెంచాలి - తీగల శివ ముదిరాజ్

ప్రజల ఆకాంక్షను గౌరవించి శంషాబాద్ జోన్ ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం శంషాబాద్ సర్కిల్లో వార్డుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్త, కాంగ్రెస్ నేత తీగల శివ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. శంషాబాద్ పరిధిలో ప్రస్తుతం సుమారు 80 వేల మంది ఓటర్లు ఉన్నారని, అందువల్ల ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా శంషాబాద్ పరిధిలో కనీసం 4 నుండి 5 కార్పొరేటర్ వార్డులను ఏర్పాటు చేయాలని తీగల శివ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది!

**ఎర్రజెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**వరంగల్లులో సిపిఐ శత వార్షికోత్సవాల భారీ ర్యాలీ**

**మట్టెవాడ, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ):** పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపు ప్రపంచ యువత చూస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ భాషుమియా అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుండి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్న దని తెలిపారు. భారత దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నూరు సంవత్సరాలు డిసెంబర్ 26 కు పూర్తి చేసుకుం టున్నదని తెలిపారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలి జం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవా దం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్నే వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పం చాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తున్నట్లు తక్కళ్ళపల్లి అన్నారు. అనంతరం వంద సంవత్సరాలు పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.







## వరంగల్ నగరంలో కదం తొక్కిన ఎర్ర దండు

వరంగల్ నగరంలో జరిగిన సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు ర్యాలీలో మహిళలు, పురుషులు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుండె బద్రి, అక్కపెల్లి రమేష్, తోట చంద్రకళ, బుస్స రవీందర్, కందిక చెన్నకేశవులు, సంగి ఏలేందర్, అయితే యాకయ్య, వీరగోని శంకరయ్య, జిల్లా సమితి సభ్యులు ల్యాదల శరత్, ఓర్సు రాజు, తాళ్లపల్లి జాన్ పాల్, సుంకరి భవాని, జన్ను రవి, పి.రమేష్, యాకాబ్రహ్మచారి, గోవర్ధనచారి, పార్థసారథి, సుధీర్, సువర్ణ, ఆరెల్లి రవి, ప్రభాకర్, కుమార్, విజయలక్ష్మి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**చిట్యాల, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల టేకుమట్ల మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను చిట్యాల రైతు వేదికలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాల కు వరంగా మారాయని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుం దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధువంశీకృష్ణ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి టౌన్ అధ్యక్షులు గంగాధరి రవీందర్ చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి పద్మా నరేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కుల సదానందం బుర్ర శ్రీనివాస్ గౌడ్ గుర్రపు తిరుపతి డబ్బేట రవి శనిగరపు మొగిలి ఆరెపల్లి నరసింహారాములు ఆయా గ్రామాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర అడ్వకేట్ జనరల్



**మట్టెవాడ, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం తెలంగాణా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి దంపతులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన అడ్వకేట్ జనరల్‌కి దేవాలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందచేశారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ సిఐ కరుణాకర్ తదితరులు ఉన్నారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో సౌత్ సెంట్రల్ రైల్వే సిసి.సిఎం ఇతి పాండే తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి సౌకర్యం, ప్రసాదాలు తదితర ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. శుక్రవారం, వరుసగా సెలవులు రావడంతో భక్తులు దేవాలయానికి పోటెత్తారు.

## రేవంతన్న సర్కార్‌లో మహిళలకు పెద్దపీట



మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

**కేసముద్రం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** రేవంతన్న సర్కార్‌లో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు నారాయణపురం గ్రామ సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్ అన్నారు. శుక్రవారం నారాయణపురం గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారావత్ యమున సుమన్ నాయక్ మాట్లాడుతూ .. అక్కా- చెల్లెళ్లకు రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరలను అందించడం సంతోషమని,కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్ శర్మ, పోగులకొండ అశోక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి, గ్రామ్య సంఘం అధ్యక్షురాలు కొయగూరి అనిత, విఓఏ పందుల అనిత, జిపి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే

**గణపురం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 75 మంది లబ్ధిదారులకు రూ.75లక్షల 8వేల 7వందల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుం దన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, సర్పంచ్ లు కటుకూరి రాధిక శ్రీనివాస్, కావటి రజిత రవీందర్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, నాయకులు ముత్యాల రాజయ్య, కాల్వ రాంరెడ్డి, బత్తిని శివశంకర్ గౌడ్, దూడపాక దుర్గయ్య, వెంపటి భువన సుందర్, సాయిని నాగేశ్వరరావు, కొడారి బాబు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## భద్రాచలం వైకుంఠ ఏకాదశి ఉత్సవాల పత్రిక ఆవిష్కరణ



**గణపురం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వైకుంఠ ఏకాదశి, అధ్యయనోత్సవాల వాల్ పోస్టర్, రామకోటి పుస్తకాలను మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శ్రీ రామదాసు భక్తి మండలి ఆధ్వర్యంలో శుక్రవారం కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కెటిపిపి) సీఈ చిట్టప్రగడ శ్రీ ప్రకాశ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఈ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ... "సీతారాముల ఆశీస్సులతో అందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక సేవల్లో భాగస్వామిగా ఉండడం ఆనందంగా ఉంది" అన్నారు. ఈ సందర్భంగా భక్తి మండలి సభ్యులు సీఈ, ఎస్ఈలకు భద్రాచల ఉత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ మురళీమోహన్, ఎస్ఈ ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా నెట్‌బాల్ పోటీలు



**కేసముద్రం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** నెట్ బాల్ పోటీలు శుక్రవారం నాడు జరిగిన రెండవ రోజు పోటీలలో హెూరా హెూరీగా సాగుతున్నాయి. మహబూబాబాద్ మరియు మహబూబనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. కాగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి క్రీడాకారులను జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వేం వాసుదేవ రెడ్డి పరిచయం చేయించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి క్రీడాకారులకు అభినందించి.. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మ్యాచులు తిలకించారు. మహబూబాబాద్, మహబూబ్నగర్ మధ్య జరిగిన మ్యాచుల్లో 19- 12 పాయింట్లతో మహబూబాబాద్ జిల్లా జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా డైరెక్టర్ రావుల మురళి, అల్లం నాగేశ్వరరావు, బండారు దయాకర్, వసంతరావు, జిల్లా నెట్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, పిడి కొప్పుల శంకర్, సిహెచ్ ఎలేందర్, ఎల్ .సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడండి!




**మట్టెవాడ, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** సిఐటియూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపై శుక్రవారం నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పై మూడు సంఘాల నాయకులు ఈసంపెల్లి బాబు, అరూరి కుమార్, నమిండ్ల స్వామి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ సంపదను కార్పొరేట్ యజమానులకు దారాదత్తం చేస్తూ పార్లమెంటులో తనకు ఉన్న మంద బలంతో కార్మిక కర్షక వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాడని అన్నారు. ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ యజమానులకు దారాదత్తం చేస్తున్నాడని, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతాంగానికి నష్టం చేసి బహుళ జాతి కంపెనీలు లాభపడే విత్తన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయ కూలీలకు పని కల్పించే మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకువచ్చిన విబిజి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని, లేనిచో ప్రజలను ఐక్యం చేసి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.కుమారస్వామి, తుమ్మల సాంబయ్య, జన్ను ప్రకాశ్, సింగారపు క్రిష్ణ, ఓరుగంటి జీవన్, నవీన్, విష్ణు, భిక్షపతి, సుద్దాల కుమారస్వామి, గజ్జెల మౌనిక, జలగం కుమారస్వామి, ఎం.కె.రమేష్, మడిపోజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం.. మీ నిర్లక్ష్యం..?



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేని అసమర్ధ ప్రభుత్వం

### మంత్రుల ఇలాఖాలోనే జర్నలిస్టులకు అన్యాయం : బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు

**ఖమ్మం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఇకపై రాజీలేని ఉద్యమ మార్గమే శరణ్యమని, ఈ పోరాటంలో భవిష్యత్తులో కూడా బీజేపీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్%-%2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలతో పాటు జిల్లా నాయకులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి, ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇళ్ల స్థలాల అంశంలో కొనసాగుతున్న నిర్లక్ష్యం తీవ్రమైన ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమోదంతో జీవో 147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల (23 ఎకరాల 2 కుంటలు) ప్రభుత్వ భూమిని ఈరోజు వరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యమే కాకుండా, జర్నలిస్టుల పట్ల చూపుతున్న స్పష్టమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవ రావు తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ, వారి ఇలాఖాలోనే నాలుగో స్తంభానికి న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. జీవోతో విధానపరమైన అనుమతి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా పట్టా జారీ కాకపోవడం అధికార యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యమైందని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. 'జీవో ఉంది, భూమి ఉంది, అర్హత ఉంది%ొ% అయినా జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?' అని ఆయన నిలదీశారు. ఇదిలా ఉండగా, ఖమ్మం జర్నలిస్టుల భూముల పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ఖమ్మానికి కూడా వర్తిస్తుందని చెబుతూ జర్నలిస్టులను మభ్యపెడుతున్నా రని దేవకి వాసుదేవ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తీర్పు పూర్తిగా అక్రమ హౌసింగ్ సొసైటీలు, నకిలీ సభ్యత్వాలు, భూ దందాలకు సంబంధించిన ప్రత్యేక కేసు మాత్రమేనని, ప్రభుత్వ జీవో ఆధారంగా సంక్షేమంగా జర్నలిస్టులకు కేటాయించాల్సిన భూములకు అది వర్తించదన్న విషయం చట్టపరంగా స్పష్టమని ఆయన వివరించారు. సంబంధం లేని తీర్పును అడ్డం పెట్టుకుని ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని నిలిపివేయడం చట్టబద్ధం కాదని, ఇది ఫైళ్లను ముందుకు నడపకుండా ఆపేందుకు చేస్తున్న పరిపాలనా మభ్యపెట్టడమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేటాయించిన భూములు ఏ అక్రమ సొసైటీకి చెందినవో, ఏ కోర్టు స్టే ఉందో అధికారులు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. జీవో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించే వరకు బీజేపీ మౌనంగా ఉండబోదని, అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రతకు సంబంధించిన మౌలిక హక్కుల ఉద్యమమని పేర్కొంటూ, మంత్రులు తక్షణమే స్పందించి తమ ఇలాఖాలోనే న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి వెంకట్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, షేక్ సోందుమియా, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.

# యాసంగి వరి నాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

## యాసంగికి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం : గండ్ర సత్యనారాయణ రావు





**గణపురం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** యాసంగి పంటల సాగుకు గణపసముద్రం చెరువు నుంచి నీరు విడుదల చేశామని రైతులు యాసంగి వరి నాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయకట్టు పొలాల సాగుకు గణపసముద్రం చెరువు నుంచి కాలువలకు నీటిని ఇరిగేషన్ శాఖ అధికారు లు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి దిగువకు యాసంగి పంటల సాగుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఎలాంటి ఆందోళ నకు గురికాకుండా యాసంగి పంట సాగు చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నా రు. గణపసముద్రం చెరువు నీటిని విడుదల చేయడం ద్వారా ఆయకట్టు పరిధిలోని పొలాలకు సరిపడా నీరు అందుతుందన్నారు. చివరి ఆయకట్టు రైతులకూ సమాన ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సరఫరా కొనసాగుతుందని, కాలువలు, డిస్ట్రిబ్యూ టరీల నిర్వహణపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీటి వృథా జరగకుండా పర్యవేక్షణ పెంచినట్లు తెలిపారు. రైతులే ప్రభుత్వానికి కేంద్రబిందువని వారి సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఏఎంసి డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, నాయకులు కావటి రవీందర్, సిరిగినేని బాబురావు, పబ్బ విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కేసముద్రం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని అర్పణపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి జన్మదిన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశారు. కేక్ కట్ చేసి నరేందర్ రెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మన కేసముద్రం మండలాన్ని అభివృద్ధి చెందించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాధిక శ్రీను గ్రామ పార్టీ అధ్యక్షులు సారయ్య గంధసిరి వెంకన్న గంధసిరి వెంకటాద్రి గంధం సంతోష్ తగురు వెంకటనర్సు చీర భద్రయ్య బుచ్చివిరం విజేందర్ బాలు మరియు పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## కేసముద్రంకు కొంగు బంగారం వేం నరేందర్ రెడ్డి



**కేసముద్రం, డిసెంబర్ 26 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలాన్ని మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న వేం నరేందర్ రెడ్డి 66 వ జన్మదినం శుభాసందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌళి లోని రోలింగ్ హిల్స్ లో గల తన నివాసం లో తన కొడుకు కూతురు మనుమరాలి తో కూడిన చిత్రపటాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు జిల్లా కాంగ్రెస్ నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..ఈ సందర్భంగా...వారు చేస్తున్న అభివృద్ధి గురించి నాలుగు మాటల్లో.. ఆయన కేసముద్రం మండలానికి ఒక వరం... మండల వాసులకు కొంగు బంగారం గా మారి మండలంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు... జిల్లా పటంలో కేసముద్రం ముఖ చిత్రాన్ని మార్చే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను అమలు చేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఒకప్పుడు సాధారణ పట్టణంగా గ్రామపంచాయతీ కేంద్రంగా ఉన్న కేసముద్రం నేడు అనూహ్య రీతిలో అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తున్నది..మునుపెన్నడు లేని విధంగా కేసముద్రం ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంలో తన మార్కును చూపుతూ అందరి నోళ్ళలో నానుతున్న ఆ వ్యక్తి ఎవరో కాదు.మండలంలోని అర్పణ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి.గత రెండు దశాబ్దాలుగా నేటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వెన్నంటి ఉంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేసిన నరేందర్ రెడ్డి నేడు మహబూబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సాధించారు. సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. ప్రధానంగా కేసముద్రం మండల అభివృద్ధి పట్ల కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామపంచాయతీ గా ఉన్న కేసముద్రమును మున్సిపాలిటీగా అభివృద్ధి చేయించడంతోపాటు ఇక్కడ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి దిశగా దృష్టి సారించి విశాలమైన రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆసియా ఖండంలోనే అతిపెద్దదిగా ఉన్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్టు మరింత అభివృద్ధి పరిచే దిశగా కూడా ప్రయత్నాలకు తెర లేపారు.కేసముద్రం మండలం లో ఎన్నో ఏళ్లుగా చెయ్యలేని ఫైర్ స్టేషన్ ని తీసుకువచ్చారు..కేసముద్రం మండలానికి పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని తీసుకువచ్చారు.. ఇలా ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులతో కేసముద్రం మండలంలాన్ని ప్రగతి పదంలో నడిపించేందుకు నడుం బిగించి భారీ విజన్ తో ముందుకు వెళుతున్న వేం నరేందర్ రెడ్డి నిజంగా కేసముద్రం మండలానికి కొంగు బంగారమే..అలాంటి అత్యున్నతమైన విలువలతో కూడిన రాజకీయ నాయకులు వేం గారు ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రైతులకు గుడ్‌న్యూస్

# సంక్రాంతికి రైతు భరోసా

## ఏర్పాట్లు మొదలుపెట్టిన ప్రభుత్వం




**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం తీపి కబురు అంచేందుకు సిద్ధమవుతోం. యాసంగి సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో.. పెట్టుబడి సాయం కింద ఇచ్చే రైతు భరోసా నిధులను సంక్రాంతి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోం. ఈ మేరకు వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోం. రాష్ట్రంలో ఏటా రెండు సీజన్లకు కలిపి ఎకరానికి రూ. 12,000 పెట్టుబడి సాయం అంచాలని ప్రభుత్వం నిర్ణయించిం.గత వానాకాలం సీజన్‌లో కేవలం తొమ్మిది రోజుల్లోనే సుమారు రూ. 9,000 కోట్లను దాదాపు 69 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిం. ఇప్పుడు యాసంగి సీజన్ కోసం కూడా అదే తరహాలో నిధుల పంపిణీ జరగనుం. ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకం కోసం ప్రభుత్వం రూ. 18,000 కోట్లను కేటాయించింది. జనవరి రెండో వారం నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి.. పండుగ లోపు నిధులు విడుదల చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఈసారి రైతు భరోసా అమలులో ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోం. గతంలో సాగు చేయని భూములకు కూడా నిధులు వెళ్తున్నాయనే విమర్శలు ఉండటంతో.. ఈసారి టెక్నాలజీని జోడించిం. రాష్ట్రంలోని వ్యవసాయ భూములను ఉపగ్రహ చిత్రాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏ భూమిలో పంట సాగు చేస్తున్నారు.. ఏ భూమి ఖాళీగా ఉంది అనే వివరాలను డిజిటల్ మ్యాపింగ్ ద్వారా సేకరిస్తున్నారు. కేవలం పంటలు సాగు చేసే రైతులకే ఈ పథకం వర్తించేలా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. సాగులో లేని రియల్ ఎస్టేట్ వెంచర్లు, గుట్టలు, ఇతర బంజరు భూములకు ఈ సాయాన్ని నిలిపివేసే అవకాశం ఉం. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గడమే కాకుండా.. నిజమైన రైతులకు లబ్ధి చేకూరుతుం. ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఈ నిబంధనలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉంది. వ్యవసాయంపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలకు ఈ పథకం ఒక ఆశాదీపంలా మారిం. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొనే పెట్టుబడి ఇబ్బందులను ఇ దూరం చేస్తోం. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చుల కోసం రైతులు గతంలో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించేవారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే సాయం వల్ల ఆ అవసరం తప్పిం. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతోంది. రైతులు తమ సెల్‌ఫోన్‌కు వచ్చే సమాచారం ద్వారా నేరుగా బ్యాంకులకు వెళ్లి నగదు పొందుతున్నారు.జనవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా వరి, ఇతర పంటల సాగు ముమ్మరంగా ఉంటుం. ఈ సమయంలో నగదు అందుబాటులోకి రావడం వల్ల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంటుం. ఇది అంతిమంగా పంట గుబడి పెరగడానికి దోహదపడుతుం. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటిన్నర ఎకరాల సాగు భూమికి మేలు జరగనుంది.

# మరువలేని జల ప్రళయం!

## ఆ సునామీకి 21 ఏండ్లు...- క్షణాల్లో రాకసిలా మారిన సముద్రం

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** అది ఒక ఆవారం ఉదయం. క్రిస్మస్ సంబరాల మరుసటి రోజు కావడంతో అందరూ సెలవు మూడ్‌లో ఉన్నారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్తుంటే, పర్యాటకులు సముద్ర అందాలను చూస్తూ మురిసిపోతున్నారు. కానీ, సరిగ్గా ఉదయం 8:00 గంటల సమయంలో ఇండోనేషియాలోని సుమత్రా ద్వీపంలో సంభవించిన 9.1 తీవ్రత కలిగిన భూకంపం.. భూగోళాన్ని గడగడలాడించిం. నిమిషాల వ్యవధిలోనే శాంతంగా ఉండే సముద్రం 'రాకాసి'గా మారిం. 14 దేశాలు.. లక్షలా ప్రాణాలు ఈ సునామీ ధాటికి కేవలం భారతదేశమే కాదు, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా సహా మొత్తం 14 దేశాలు అల్లాడిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2,30,000 మంది కడలి గర్భంలో కసిపోయారు. బుల్లెట్ రైలు కంటే వేగంగా దూసుకొచ్చిన రాకాసి అలలు నిమిషాల వ్యవధిలోనే జనవాసాలను స్మశానాలుగా మార్చేశాయి. మన దేశంలో ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు అండమాన్ నికోబార్ దీవులు అతలాకుతలమయ్యాయి. ఒక్క భారత్‌లోనే దాదాపు 16,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని 301 గ్రామాలు జలమయమ య్యాయి. సుమారు 105 మంది మన రాష్ట్రంలో కన్నుమూశారు. తీరానికి సరదాగా వెళ్లిన పర్యాటకులు, ఉపాధి కోసం వేటకు వెళ్లిన గంగపుత్రులు విగతజీవులయ్యారు. నేటికీ ఆరని గాయాలు సునామీకి 21 ఏళ్లు గడిచినా, కన్నబిడ్డలను కోల్పోయిన త్లదండ్రులు, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు, సర్వం కోల్పోయిన కుటుంబాల కళ్లలో నీరు ఆరలేదు. "సముద్రం ముందుకు వస్తుంటే ఏదో వింత అనుకున్నాం.. కానీ అది మా జీవితాలనే తీసుకెళ్తుందని ఊహించలేదు" అని ఇప్పటికీ బాధితులు కన్నీరు పెట్టుకుంటారు. ఆనాడు సునామీ హెచ్చరిక వ్యవస్థలు లేకపోవడం వల్ల భారీ నష్టం జరిగిం. ఈ చేదు అనుభవం తర్వాతే భారత్ 'సునామీ వార్నింగ్ సెంటర్'ను ఏర్పాటు చేసి సాంకేతికంగా బలపడిం. ప్రకృతి కన్నెర్ర చేస్తే మానవుడు ఎంత అల్పుడో 2004 సునామీ ఎప్పటికీ గుర్తుచేస్తూనే ఉంటుం. ఆ ప్రళయంలో ప్రాణాలు కోల్పోయిన ఆత్మలకు నివాళులర్పించడం తప్ప చేసేదేముంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com